V SALAANDHRA VIJAYAWADA PHONE No 3 6

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ • 5 అక్టోబరు 1959 • సోమవారం [సంచిక 177

ఎల్లప్పుడు వాడండి
Wasan Shoes
వాసన్ జోళ్లు
వ్యాపారి వివరములకు
నాగేశ్వర్ స్టోర్సు, విజయవాడ - 1

For Iris INKS
CONTACT
AUTHORISED DEALE & STOCKIST
మెస్సర్స శ్రీజయలక్ష్మి పేపర్ & స్టేషనరీ మార్టు
హాస్పిటల్ రోడ్ కర్నూలు

700242
DEPT OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT OF ANDHRA PRADESH HYD
NEWS PAPER RECORD
FILE C

4 పేజీలు 6 పైసలు రిజిష్టరు నెం 193

తటస్థ విదేశాంగ విధానంపై కాంబోడియాలో జనవాక్య సేకరణ

ప్రధాని నరోదం సిహనౌక్ ప్రకటన: తిరుగుబాటుదార్లకు విదేశాలమద్దతున్నదని వెల్లడి

ఫ్నాంపెన్ (కాంబోడియా) అక్టోబరు 3

"నేను, నా తటస్థ విదేశాంగ విధానం కావాలో, లేక తిరుగుబాటు నాయకులూ, వారి అగ్నేయాసియా కూటమి కావాలో కాంబోడియా ప్రజలు తేల్చిచెప్పాలి ఇందుకై త్వరలో జనవాక్య సేకరణ జరపాలని అభిప్రాయపడుతున్నాను" అని కాంబోడియా ప్రధాని నరోదం సిహానౌక్ గతవారం ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు ఈవిషయాన్ని వెల్లడిస్తూ ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటన చేసింది

అందులో ఇంకా ఇలా వుంది

"ఇండోచైనాలో యుద్ధ విరమణ పర్యవేక్షణకై 1954 లో నియమించబడిన అంతర్జాతీయ పర్యవేక్షక సంఘ అధ్యక్షుడైన, తిరుగుబాటుదారులైన కాంబోడియా, సంగ్కాన్ధాన్‌లను బలపరుస్తున్న విదేశాల ప్రతినిధుల అధ్యక్షతన ఈ జనవాక్య సేకరణ జరగాలి ప్రజాభిప్రాయాన్ని కాదని నేను అధికారం హస్తగతం చేసుకొన్నాడనే కొద్దిరుండి దేశద్రోహుల ఆరోపణలు ఎంతవరకు సత్యమో ప్రజలే నిర్ణయిస్తారు

నా తటస్థ విదేశాంగ విధానానికి అనుకూలంగా ప్రజలు తీర్పిస్తే నాకు కాంబోడియా హీరోలేమలుని చెప్పి కొట్టబడ్డాను నిజానికేమీ, ఇప్పటికీ తిరుగుబాటుదార్లకు మద్దతు ఇవ్వలేదు" అని ప్రభుత్వ ప్రకటనలో ఉంది

పోటీ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి ప్రయత్నించిన 16 మందికి సైనిక న్యాయస్థానం మరణశిక్ష విధించిట్టు స్థానిక పత్రికలు ప్రచురించాయి

ఈ ప్రయత్నంలో దక్షిణ వియత్నాం, థాయిలాండు ప్రభుత్వాలకు సంబంధమున్నట్టు రుజువులేవీ కొన్ని కాగితాలు పాలకులకు దొరికాయని కూడా తెలుస్తోంది

మాక్ మాహన్ రేఖకు భూటాన్ వైముఖ్యం

దాన్ని న్యాయసమ్మతమైన సరిహద్దుగా తాము సమర్థించబోమని ప్రధాని వెల్లడి

షిల్లాంగ్, అక్టోబరు 1

భారతభూభాగానికీ, టిబెట్టుకూ మధ్య మాక్ మాహన్ రేఖ ఒక న్యాయసమ్మతమైన సరిహద్దురేఖగా భారతదేశం పేర్కొనడాన్ని తాము సమర్థించబోమని భూటాన్ ప్రధాని దోర్జీ ఇక్కడ తెలియజేశారు

"టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రిక విలేఖరితో జపిన 2 గ్రత్యేక గోష్ఠిలో ప్రధానమంత్రి దోర్జీ పైవిధంగా అన్నారు

జారింకా ఇలా తెలియజేశారు

"ఆ రెండు దేశాలమధ్య ఉత్పన్నమైన సరిహద్దు వివాదంలో మాకేమీ సంబంధం లేదు ఆ వివాదంలో మా దేశం చిక్కుకోవడం మాకేమీ ఇష్టంలేదు

భూటాన్ దేశపు తూర్పుప్రాంతాల నుంచి యీ మాక్ మాహన్ రేఖ ఆరంభమవుతున్నప్పటికీ సరిగ్గా ఏయే ప్రాంతాలనుంచో అది పోతున్నదో మాకు తెలియదు

ఈ వివాదంలో చిక్కుకోవడం మాకు ఇష్టంలేదు గనుకనే భారతభూభాగానికీ, టిబెట్టుకూ మధ్య యీ మాక్ మాహన్ రేఖ ఒక న్యాయసమ్మతమైన సరిహద్దుగా భారతదేశం పేర్కొనడాన్ని మేము సమర్థించము

భారత, చైనా దేశాలకు తచ్చిన యీ సరిహద్దు వివాదాన్ని ఆ రెండు దేశాలే పరిష్కరించుకోవాలి భూటాన్ ఇందులో ఎవరికీ పక్షం వహించినట్టుకాదు పరిస్థితి మెరుగు కావాలంటే

భూటాన్‌కు చైనా ఒక శాంతియుతమైన ఇరుగు పొరుగు దేశం మా దేశపు భౌగోళిక భద్రతను చైనా గౌరవిస్తున్నది చైనాలో భూటాన్ ఒక భాగమని చైనా ఎన్నడూ చెప్పలేదు చైనా సైనికులు మా భూభాగాన్ని ఎన్నడూ అతిక్రమించలేదు అయితే టిబెట్టులో భూటాన్‌కు చెందిన కొన్ని భూభాగాలు ఆక్రమణలో వున్నమాట నిజం, కైలాస పర్వతాన్ని చుట్టి నాలుగు బౌద్ధారామాలున్నాయి వాని యీ విషయం శాంతియుతంగా పరిష్కార మవుతుందని ఆశిస్తున్నాను

అయితే భారత దేశంలో కొన్ని పత్రికలు ఇది భూటాన్‌కు, చైనాకు తచ్చిన సరిహద్దు తగాదాగా చిత్రించాయి నిజానికి మా ఉభయ దేశాలమధ్య ఎలాంటి సరిహద్దు వివాదాలు లేవు

భారతదేశంలో మా దేశానికున్న సంబంధాలంటే మాకు చైనాతోలేదు టిబెట్టులో సరిహద్దులపట్ల ఏదో కొంత వ్యాపారం వున్నది మరియు సాంస్కృతికంగా కొంత బాంధవ్యముంది అయితే దాని అర్థం భూటాన్ దేశం టిబెట్టు ప్రాబల్యానికి దగ్గరవున్నదనేమీ కాదు టిబెట్టుపై చైనా అధికారం వహించిన తొమ్మిదేడ్లకుంటే మా ఉభయదేశాల మధ్య ఏర్పడిన సంబంధాలను విచ్ఛిన్నం చేయడం నా అభిలషణీయం కాదు

నేను యీ మధ్య ఢిల్లీ వెళ్ళడానికి కారణం చైనా మీద దండెత్తుతుందనే భయంతో కాదు భారత-భూటాన్ సరిహద్దులో చేపట్టవలసిన కొన్ని అభివృద్ధి కార్యాలకు సంబంధించిన వివరాలను భారత ప్రభుత్వానికి తెలుపుదామని నేనక్కడికి వెళ్ళి వచ్చాను

చైనా ఆంక్షే మాకు భయమేమీ లేదు మాకెక్కడ చైనా దండెత్తిరాదనే నా దృఢ విశ్వాసం"

తిర్వాత, కాలుగైదు కుందేళ్లుండని భూటాన్ పౌరులు అస్సాంలో ప్రవేశించడాన్ని గురించి ప్రస్తావించి భూటాన్‌లో తన్నులనుంచి తప్పించుకోడానికిగాను వారు తలన వెళ్ళారని ఆ విలేఖరికి వివరించారు

శ్రీలాల్ బహదూర్ శాస్త్రికి గుండె జబ్బు

అహ్మదాబాద్, అక్టోబరు 3

కేంద్రమంత్రి శ్రీ పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి నేటి ఉదయం ఒక్కసారి గుండె జబ్బు వచ్చింది వెంటనే ఆయనను యిక్కడ షేఖ్ బహదూర్ ఆస్పత్రిలో చేర్చారు

అయితే ఆందోళనకర పరిస్థితి ఏమీ లేదని డాక్టర్లు తెలియజేశారు

కృశ్చేవ్ పయనం

పెకింగ్, అక్టోబరు 3

సోవియటు ప్రధాని కృశ్చేవ్ రేపు ఉదయం పెకింగ్ నుండి విమానంలో బయల్దేరి వెళ్తున్నారని చైనా విదేశాంగ శాఖ నోట్ ద్వారా తెలిసింది

రు. 4 లక్షల ఖర్చుతో గోదావరి వరదకట్టలు

బూర్గంపాడు రక్షణకు రాష్ట్రప్రభుత్వ పథకం

కొత్తగూడెం, అక్టోబరు 3

బూర్గంపాడు కట్టడాన్ని వరదల నుండి రక్షించేందుకై రు 4 లక్షల ఖర్చుపెట్టి గోదావరినది పొడవునా వరదకట్టలు పోయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినట్లు రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కె వి వరసింగరావుగారు నిన్నరాత్రి బూర్గంపాడులో జరిగిన ఒక బహిరంగసభలో తెలియజేశారు

శ్రీ వరసి గరావుగారు తూర్పు గోదావరి, ఖమ్మంజిల్లాలలోని వరద ప్రాంతాలలో రెండు రోజులపాటు పర్యటించిన సందర్భంలో యిక్కడికి వచ్చారు

వరదలవల్ల ఖమ్మంజిల్లాలో కలిగిన నష్టం దాదాపు 40 లక్షల రూపాయలుంటుందని ఆయన వెల్లడించారు గోదావరి నది పొడవునా వున్న లోట్టు ప్రాంతాల ప్రజలు మెరక ప్రాంతాల్లో శాశ్వతంగా నివాసమేర్పాటు చేసుకోవడం అవసరమన్నారు ఈ ప్రాంతాల ప్రజల పునరావాసం పునర్నిర్మాణం ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందిస్తుందని కూడా మంత్రి తెలియజేశారు

పోస్టల్ స్టాంపులు వగైరా అమ్మకం

లైసెన్సు అవసరమని ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 3

లైసెన్సు లేనిదే ఏదుకాణదారు కూడా పోస్టల్ స్టాంపులు, కార్డులు, కవర్లు వగైరా అమ్మకూడదని ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది

ప్రకటనలో యిలా వుంది

"కొన్ని దుకాణాలలో ప్రభుత్వం నిర్ణయించిన వెలకన్న ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని ప్రభుత్వ దృష్టికి వచ్చింది ఇది నిబంధనలకు విరుద్ధం లైసెన్సు లేనిదే ఎవరైనా వీటిని అమ్ముతున్నట్లయితే వారిపై చర్య తీసుకొనబడుతుంది లైసెన్సులకోసం స్థానిక పోస్టల్ సూపరింటెండెంట్లకు దరఖాస్తు పెట్టుకోవచ్చు

పోటీ ప్రభుత్వం ఏర్పరచయత్నించిన 16 గురికి సైనిక కోర్టులో మరణశిక్షవిధింపు

ప్రేలుడువల్ల ఒక పోలీసు మరణం

బొంబాయి, అక్టోబరు 3

బొంబాయి ఓడరేవులో ప్రేలుడు వల్ల ఒక పోలీసు కానిస్టేబుల్ చనిపోయాడు మరొకరికి బట్టలు తీవ్రంగా కాలింది

ప్రేలుడు వల్ల ఆ పోలీసు లిద్దరూ సముద్రంలోకి త్రోసివేయబడ్డారు తరువాత వారిని అస్పత్రికి తీసుకువచ్చారు అక్కడ కొంతసేపటికి ఒకరు మరణించారు మరొకరి పరిస్థితి కూడా ప్రమాదకరంగానుంది

ప్రేలుడు ఎందుకు జరిగిందో తెలియదు

చంద్రునిచుట్టూ తిరిగే అంతర్గ్రహయాన నౌక

సోవియట్ ప్రయోగం

మాస్కో, అక్టోబరు 4

సోవియట్ యూనియన్ ఒక స్వయంచలిత అంతర్గ్రహయాన నౌకను నేటిఉదయం ప్రయోగించింది ఇది చంద్రునిచుట్టూ పరిభ్రమణం చేస్తుంది

సింహళ వైదేశికనీతి

కొలంబో, అక్టోబరు 3

"సింహళం ఎల్లప్పుడూ ప్రపంచ శాంతినే కోరుకుంటోంది ఇకముందుకూడా అందుకే అంకితమవుతుంది. స్వర్గీయ బండారునాయకే వైదేశిక నీతినే మేమెల్లప్పుడూ పాటిస్తాం" అని సింహళ నూతన ప్రధాని దహనాయకే నేడొక పత్రికాగోష్ఠిలో తెలియజేశారు

ప్రభువంశీకుల భూములపై నేపాల్‌లో పన్ను విధింపు

కాట్మండు, అక్టోబరు 3

నేపాల్‌లో సరకులంగా, ప్రభువర్గీకులు, కిస్తు మిరాసీదారులు అనుభవిస్తున్న భూములపై కిస్తు విధిస్తూ నేపాల్ శాసనసభ ఒక శాసనం ఆమోదించింది

ఈ బిల్లును ఆర్థిక మంత్రి జనరల్ సుబర్న షంషీర్ ప్రవేశపెట్టారు అయిన స్వాధీనంలోనే ఇలాంటి భూమి 44 వేల బిఘాలున్నది దీని ద్వారా ఈ మనుషు ఏటా 2 లక్షల ఆదాయం వస్తున్నది కిస్తు మినహాయింపు హక్కు కోల్పోయినందుకు తమకు ప్రభుత్వం మామూలుగా 12 వేల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తుంది

ఈ శాసనం ద్వారా నేపాల్ ప్రభుత్వానికి కోటి రూపాయలు వెలగట్టవచ్చునని అంచనా

చైనాపై యుగోస్లావియా ఆక్రోశం

బెల్‌గ్రేడ్, అక్టోబరు 3

చైనా ప్రభుత్వం ప్రచ్ఛన్న యుద్ధాన్ని రగిల్కొల్పుతూ వున్నదని యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ పత్రిక బోర్బా నేడు ఆరోపించింది.

బోర్బా ఇలా వ్రాసింది

కృశ్చేవ్ పిలిక్ హోదాలో చర్చలకు తాను కూడ ఆమోదిస్తున్నట్లు చైనా ప్రభుత్వం మాటవరసకు అంటున్నా, ఆచరణలో చైనా ప్రభుత్వ వైఖరి విధానం మాత్రం తద్విరుద్ధంగా వుంది జాతీయంలో చైనా ప్రభుత్వం ప్రచ్ఛన్న యుద్ధజ్వాలను రగల్కొల్పుతూ వుంది

భారత, యుగోస్లావియా, ఈజిప్టు ప్రభుత్వాల విధానాలను చైనా ప్రభుత్వం దుయ్యబడుతూ వుంది

ఐ యూ జి రెజ్లర్‌కూ చైనాకూ మధ్య వచ్చిన అభిప్రాయ భేదాలను, చైనా - భారత సరిహద్దు సంఘటనలను గురించి ప్రస్తావిస్తూ ఆ పత్రిక ఇలా వ్రాసింది

'ప్రచ్ఛన్నయుద్ధాన్ని వ్యతిరేకిస్తూ తటస్థంగా వుంటున్న మా మాదు దేశాలపైనా ఏవో సాకులు చూపుతూ, చైనా ప్రభుత్వం ఒత్తిడి తేవడానికి ప్రయత్నిస్తుంది"

గ్రహ పరిశోధన శాల

కలకత్తాలో నిర్మాణ సన్నాహాలు

కలకత్తా, అక్టోబరు 3

గ్రహశకలాలు, గ్రహాలు, సూర్యగోళ గమనాన్ని చూచే దగ్గ పరికరాలతో ఎత్తైన 15 సెంట్లు స్థలంలో పరిశోధనశాల ఒకటి స్థాపించబడుతుంది ఇలాంటి శాలను భారతదేశంలో స్థాపించడం ఇదే ప్రథమం

ఇందుకు ఇరవై లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి "బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్టు వారు దీనిని నిర్మిస్తారు కట్టే పనంతరంలో పని ప్రారంభమవుతుంది

గ్రహ పరిశోధనశాల మేనేజ్‌మెంట్ తరపున శ్రీ టి కె పాటూ ఒక పత్రికా గోష్ఠిలో ఈ ప్రకటన చేశారు ఇదుకు కావలసిన పరికరాలు, యంత్రాలు ఇటివరకే చేరాయని, వీటిపై దిగుమతి సుంకాన్ని భారత ప్రభుత్వం మినహాయించిందని ఆయన చెప్పారు

ఈ పరిశోధన శాల నిర్మాణం పన్నెండు నెలలలో పూర్తిఅవుతుంది

పాకిస్తాన్ సైనిక కార్యాలయాధ్యక్షునికి ఉద్వాసన?

కరాచీ, అక్టోబరు 3

పాకిస్తాన్ సైనిక కార్యాలయాధ్యక్షుడయిన లెఫ్టినెంటు జనరల్ హాబిబుల్లాఖాన్ ఉద్యోగం విరమించుకొని ఇచ్చమీదుకొన్నట్టు పాకిస్తాన్ గెజెట్‌లో ఒక ప్రకటన వెలువడింది

ఉద్యోగం నుండి తొలగిస్తున్న బలవంతాన పంపించివేశారో లేక తమంతటంతట తమయంతే తప్పుకొన్నారో స్పష్టంగా చెప్పలేకుండా ఉన్నారు కాని తమయన ఉద్యోగ విరమణవార్త ఇక్కడందరికీ ఆశ్చర్యం కలిగించింది

యుద్ధతంత్రాన్ని గురించి స్వయంగా తెలుసుకోవడానికి అమెరికాలో విస్తృతంగా పర్యటన చేసి, జనరల్ హాబిబుల్లా ఇటీవలనే కరాచీకి వచ్చారు ఆ తరువాత బ్రిస్కోలో జరిగిన కామన్ వెల్త్ సైన్యాధిపతుల సమావేశంలో పాకిస్తాన్ ప్రతినిధిగా పాల్గొన్నారు కూడా

గెజెట్ ప్రకటనలో ఇలా వుంది "జనరల్ హాబిబుల్లా ఉద్యోగ విరమణను అధ్యక్షుడు ఆమోదించారు"

సోషలిస్టు శిబిరం ఐక్యత: అవిచ్ఛిన్నమైనదని 'పీపుల్స్‌డైలీ' వ్యాసం

పీకింగ్, అక్టోబరు 3

సోషలిస్టు శిబిరం ఐక్యతను విచ్ఛిన్నం చేయగలిగిన శక్తి ఏదీలేదనీ, అలాగే సోషలిస్టు శిబిరం సాధిస్తున్న విజయపరంపరను అడ్డుకునేశక్తికూడా ఏదీలేదనీ చైనా కమ్యూనిస్టు పార్టీ పత్రిక "పీపుల్స్ డైలీ" నేడొక వ్యాసంలో పేర్కొన్నది

సోవియటు యూనియన్ నాయకత్వాన పురోగమిస్తున్న సోషలిస్టు శిబిరం ఐక్యత మరింత బలోపేతమై కొనసాగుతూ వుండటమే చైనాప్రజల తమ పవిత్ర కర్తవ్యంగా ఎంచుకుంటున్నారని వ్రాసింది

"సోషలిస్టు శిబిరం ఎల్లప్పుడూ ప్రపంచ శాంతినే బలపరుస్తోంది ఈ శిబిరంమీదనాధారపడ్డ ప్రజాతంత్ర సోషలిస్టు శిబిరం బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధిస్తోంది' అని ఆ పత్రిక వ్రాసింది

జనరల్ నగేష్

న్యూఢిల్లీ, అక్టోబరు 3

భారత మాజీ సైన్యాధిపతి అయిన జనరల్ శ్రీ ఎస్ ఎమ్ నగేష్‌ను అస్సాం రాష్ట్ర గవర్నరుగా రాష్ట్రపతి నియమించారు శ్రీ నయ్యద్ ఫజల్ అలీ మరణించడంవలన యీ ఖాళీ ఏర్పడ్డ గతి పారకలకు విదితమే

బెంగాల్లో పెను తుపాను, వరద

17 మందిమరణం, వేలాది యిండ్లు కూలిపోయినవైనం, లక్షలాదిప్రజలకు నష్టాలు

కలకత్తా, అక్టోబరు 3

ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో వచ్చిన పెనుతుపానూ, వరదల మూలంగా కనీసం 17 మంది చనిపోయారనీ, వేలాది ఇండ్లు కూలిపోయాయనీ మొత్తంమీద తుపానువలనా, వరదల మూలంగా దాదాపు పది లక్షలమందికి ఏదోరకంగా నష్టం కలిగి వుంటుందనీ అంచనా వేస్తున్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ బి సి రాయ్ ఒక ప్రకటన చేస్తూ గత రెండు రోజులల్లో తగ్గాలవలన, వరదలవలనా, తుపానువలనా, ఇప్పుడు జరిగినంత నష్టంవల్లకు బెంగాల్‌కు ఎన్నడూ జరిగి వుండలేదని తెలియజేశారు

వచ్చిన బెంగాల్ మంత్రి వర్గం నేడు సమావేశమై ఇద్దరు మాజీ మంత్రులు డి పి ఘోష్ మంత్రుల తోడ్పాటుతో ఒక్కొక్క మంత్రి ఒక్కొక్క జిల్లాలో జరిగే సహాయ కార్యక్రమాలకు స్వయంగా బాధ్యత వహించాలని నిర్ణయించారు మంత్రులకు, కొంతమంది అధికారులు ఇవ్వవలసిన తీసుకున్న పూర్తి సెలవు రద్దుచేయాలని నిశ్చయించారు

సహాయ కార్యక్రమాల కోసం మిలిటరి సహాయాన్ని కూడా తీసుకోవాలని కాన్పూర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

చాల చోట్లల్లో వరద ప్రమాదంగా తీస్తున్నట్లు తెలుస్తోంది

ఆహార శాఖ మంత్రి శ్రీ పి సి సేన్ పత్రికలవారితో మాట్లాడుతూ జిల్లా మేజిస్ట్రేటు లందరికీ అవసరమైన సహాయ కార్యక్రమాలను పాటించడానికి పూర్తి అధికారాలు యివ్వడమైనదన్నారు

పంచాయితీ సమితుల, చట్టం

రాష్ట్రప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 3

1959 ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సమితుల, జిల్లా పరిషత్తుల చట్టం నిబంధనలు అక్టోబరు 2 నుండి కాన్పూర్ మంత్రి అమలులోకి వస్తాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటనలో తెలిపింది

ఈ చట్టం మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట బ్లాకులో సెప్టెంబరు 24న అమలులోకివచ్చింది అయితే చట్టంలోని నిబంధనలు ఈ క్రింది ప్రాంతాలకు వర్తించవని ప్రభుత్వ ప్రకటనలో వుంది

(1) ఆంధ్రప్రాంతంలోని ఏజెన్సీ ప్రాంతాలకు (2) ఆంధ్రప్రాంతంలోని మునిసిపాలిటీల అధీనంలోవున్న ప్రాంతాలకు (3) తెలంగాణా ప్రాంతంలోని నగర మునిసిపాలిటీల అధీనంలోవున్న ప్రాంతాలకు (4) హైదరాబాద్, సికింద్రాబాద్ నగర మునిసిపల్ కార్పొరేషన్‌లకిందనున్న ప్రాంతాలకు ఈ చట్టం వర్తించదు

(వి వి)

సోషలిస్టు శిబిరం

హైదరాబాద్, అక్టోబరు 3

సోషలిస్టుపార్టీ జాతీయ కమిటీ అక్టోబరు 23, 24, 25 తేదీలలో గౌహాతిలో సమావేశ మవుతుందని పార్టీ కేంద్ర కార్యాలయం నేడొక ప్రకటన చేసింది

నేడే చూడండి!

ఇన్స్పెక్టరుగారి పుణ్యమా అని విడిచిపెట్టేస్తే, పెద్దయాపరెంటులాగ వచ్చేసి జైల్లో తోసేయ దుంటున్నావే! కావాలంటే నీ చెంగునముంటాకట్టుకో

"శభాష్ రాముడు"

కటింగు మాస్టరుగా రేలంగి

రాజశ్రీ రిలీజు

విశ్వావసు నామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ
తదియ ము 12-36
స్వాతి ఉ 6-36

విశాలాంధ్ర

సోమవారం 5-10-1959

బ్యాంకింగ్ పరిశ్రమ

పారిశ్రామిక యుగంలో బ్యాంకుల ప్రాధాన్యం అపారం వ్యక్తులు పొదుపు చేసుకునే ధనం బ్యాంకుల్లో పోగుపడుతుంది ఈ ధనాన్ని బ్యాంకులు పరిశ్రమల నిర్మాణానికి, వాణిజ్య నిర్వహణకు అప్పులుగా ఇస్తూ ఉంటాయి కనుక దేశపారిశ్రామికాభివృద్ధి ఒక ప్రణాళిక ననుసరించి కొనసాగాలనే ఏ ప్రభుత్వమైనా బ్యాంకింగు పరిశ్రమను జాతీయం చేయడమో, లేక కనీసం తమ అదుపులో ఉంచుకోవడమో అవసరం

కాని నేడు భారతప్రభుత్వం ఈ రెండు పనులూ చేయటం లేదు బ్యాంకులను జాతీయం చేయాలని దేశ వ్యాపితంగా వ్యక్తమైన కోర్కెను గత పార్లమెంటు సమావేశంలో ఆర్థిక మంత్రి మొరార్జీదేశాయి నిరాకరించారు పోనీ రిజర్వు బ్యాంకు ఆదేశాల ననుసరించి ఇతర షెడ్యూల్డు బ్యాంకులు నడిచేటట్లు ప్రభుత్వం చేయగలుగుతున్నదా అంటే అదీ లేదు ధాన్యం నిల్వలపై అప్పు లిచ్చే విషయంలో రిజర్వు బ్యాంకు కొన్ని నిషేధాలు విధించి, నిబంధనలను రూపొందించింది కాని ఆ నిబంధనలను బ్యాంకులు పాటిస్తున్నట్టు లేదు దేశంలో ప్రస్తుతం ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరగటానికి ధాన్యం నిల్వలపై బ్యాంకులు ఇస్తున్న అప్పులు ఒక కారణం. ఈ అప్పులు ధనిక రైతులకు, ధాన్యం వ్యాపారులకు మాత్రమే ఉపయోగపడుతున్నాయన్న విషయం నిర్వివాదం.

1956 వ సంవత్సరంలో ఆహారధరల సూచి 376 8 పాయింట్లుకాగా, 58 వ సంవత్సరంలో 420 పాయింట్లకూ, 59 వ సంవత్సరంలో 441 8 పాయింట్లకూ పెరిగింది. ఇదేవిధంగా పారిశ్రామిక ముడిసరుకుల ధరలుకూడా 1958-59 సంవత్సరాలలో 437 7 పాయింట్ల నుండి 456 7 పాయింట్లకు పెరిగింది

ఆహారవస్తువుల ధరలు ముడిసరుకుల ధరలు ఇంత హెచ్చుగా పెరగటానికి బ్యాంకులు ఇచ్చే అప్పులు ప్రధాన కారణమని బోధపడుతుంది ఏమంటే దేశంలోని షెడ్యూల్డు బ్యాంకులు 1958-59 సంవత్సరాలలో పరిశ్రమలకు 48 వంతుల అప్పులివ్వగా వాణిజ్యానికి 38 వంతులు అప్పులిచ్చాయి నాన్ షెడ్యూల్డు బ్యాంకులు పరిశ్రమలకు 11 వంతులు, వాణిజ్యానికి 88 వంతులు అప్పులిచ్చాయి పరిశ్రమలకంటె, వాణిజ్యానికి అందులోను టోకువ్యాపారానికి అప్పులివ్వటానికి నాన్ షెడ్యూల్డు బ్యాంకులు ఎక్కువ సుముద్ధత చూపుతున్నాయి షెడ్యూల్డు బ్యాంకులుకూడా 38 వంతులు అనగా చాలాహెచ్చుభాగాన్ని వాణిజ్యానికే యిస్తున్నాయి

పరిశ్రమలకిచ్చే అప్పులపైన లాభాలు వెంటనే రావు పరిశ్రమలు నిర్మాణమై వస్తూత్పత్తి జరిగి, లాభాలు రావటానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది వాణిజ్యంలో అలాగాదు కొన్ని నెలలపాటు సరుకు నిల్వ చేయగల సామర్థ్యం వుంటే, హెచ్చు లాభాలు పొందే అవకాశముంది అందుచేతసత్వరం అధిక లాభాలు పొందాలనే దృష్టితోనే బ్యాంకులు, టోకు వ్యాపారస్థులకు వాణిజ్య వర్గాలకు హెచ్చు అప్పులిస్తున్నాయని పై వివరాలు స్పష్టం చేస్తున్నాయి

అంతేకాదు దేశం మొత్తం మీద బ్యాంకులలో డబ్బు నిల్వ చేసుకునే ఆలవాటు హెచ్చుతున్నట్లు లెక్కలు తెలియజేస్తున్నాయి కాని బ్యాంకులిస్తున్న అప్పులు మాత్రం పెరగటంలేదు 1957 లో భారతదేశంలోని బ్యాంకులన్నిటిలోను మొత్తం డిపాజిటు 1561కోట్ల 80 లక్షలు చిన్న మొత్తాల డిపాజిట్లు 1958 లో నూటికి 20 వంతులు పెరిగాయి

కాని బ్యాంకులు ఇచ్చే అప్పులు మాత్రం ఈ ప్రత్తిలో పెరగలేదు హెచ్చు ధనం బ్యాంకులలో వృథాగా మూలుగుతున్నది పరిశ్రమలకు దీర్ఘకాల ఋణాలివ్వటానికి బ్యాంకులు నిరాకరించి స్వల్పకాల ఋణాలు మాత్రం ఇస్తున్నాయి ఇందులో కూడా కొన్నిరాష్ట్రాలు మరీ వెనుకబడి ఉన్నాయి ఆంధ్రలో తలసరి డిపాజిట్లు 1957 లో 11 5 పాయింట్ల నుండి 13 23 పాయింట్లకు పెరిగినా, తలసరి అడ్వాన్సులు మాత్రం 10 5 నుండి 10-1కు తగ్గాయి ఇదే కాలంలో మైసూరు, మద్రాసు, కేరళ రాష్ట్రాలలో డిపాజిట్లతోపాటు అడ్వాన్సులు కూడా పెరిగాయి ఇతర రాష్ట్రాలలో ఉన్న పారిశ్రామికాభివృద్ధి పైకం ఆంధ్రలో లేకపోవటానికి బ్యాంకు యజమానులు అవలంబిస్తున్న ఈ వైఖరి ఒక ప్రధాన కారణం బ్యాంకింగు శాఖ విస్తరణ కూడా ఆంధ్రలో తగినంత జరగటంలేదు

దేశ ఆర్థిక విధానంలో కీలకస్థానం వహిస్తున్న బ్యాంకింగు పరిశ్రమను కేవలం లాభప్రవృత్తి ప్రధానంగా పెట్టుబడుల్న పెట్టుబడిదారులను వదలివేసి నందువల్లనే ఈ అవకతవకలన్నీ జరుగుతున్నాయి

1957లో 25 పెద్దషెడ్యూల్డు బ్యాంకుల ఆదాయం 33 కోట్ల 70 లక్షలు కాగా, 1958 లో ఈ ఆదాయం 64 కోట్ల 40 లక్షలకు పెరిగింది

ఇంత వివరీత లాభాల నార్జిస్తున్న బ్యాంకింగు పరిశ్రమాధిపతులు దేశ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడటంలేదు కనీసం తమ సంస్థలలో పనిచేసే ఉద్యోగులకైనా సక్రమమైన జీతాలివ్వడం లేదు

ఉద్యోగుల కనీస జీతాల స్కేలు 100 గా ఎంచునని వర్గీకరణ పథకం ననుసరించి బ్యాంకులను మూడు గ్రేడ్లుగా వర్గీకరించి, ఆ బ్యాంకులలో పనిచేసే ఉద్యోగుల జీతాలు నిర్ణయించాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు చాలా కాలంగా కోరుతున్నాయి

కాని బ్యాంకు యజమానులు ఈ కోర్కెను ఆమోదించటం లేదు ప్రభుత్వం ఏర్పరచిన బ్యాంకు ట్రిబ్యునల్స్ పైకం ఈ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించలేక పోయాయి

ఈ పరిస్థితిలో బ్యాంకింగు పరిశ్రమను ప్రభుత్వం జాతీయం చేయటంకన్నా మేలైన పద్ధతి అలా జరిగినప్పుడే పరిశ్రమాభివృద్ధికి అవసరమైన దేశీయ వనరులను సమీకరించగలం కృత్రిమంగా ధాన్యాల ధరలను పెంచటానికి తోడ్పడుతున్న ప్రస్తుత బ్యాంకింగు పద్ధతులను నిరోధించగలం. బ్యాంకు ఉద్యోగులను సంతృప్తి కలిగించి, బ్యాంకింగు పరిశ్రమాభివృద్ధికి తోడ్పడగలం

మానవ ప్రణాళికను గురించి అందు కవరరమైన ధనసేకరణను గురించి ఆలోచనలు జరుగుతున్న నేటివర్తమానంలో, ప్రభుత్వం తన వైఖరిని నిర్ణయాన్ని మార్చుకుని, బ్యాంకులను జాతీయం చేయాలని కోరుతున్నాం

పంచాయితీసమితుల ఎన్నికల్లో పాటించవలసిన నిబంధనలు

ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సమితుల మరియు జిల్లాపరిషత్తుల చట్టం సెప్టెంబర్ 18 వ తేదీన అసాధారణ గెజిట్‌లో ప్రకటింపబడి అమలులోనికి వచ్చింది పంచాయితీ సమితులకు మరియు జిల్లాపరిషత్తులకు సభ్యులను ఎన్నుకొనటకును, అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకొనుటకును అవసరనిబంధనలు సెప్టెంబర్ 24వ తేదీ గెజిట్‌లో ప్రకటింపబడినవి పంచాయితీ సమితులలోగాని జిల్లా పరిషత్తులోగాని జరిగిన ప్రతినిధిని ఎన్నుకొనుటకు కావలసిన కనీస జనాభా బ్లాక్ ప్రాంతంలోని మొత్తం జనాభాలో 5% శాతం ఉండాలని అదే గెజిట్‌లో గవర్నర్ గారు నిర్ణయించారు కనుక తక్కువ జనాభా ఉన్న బ్లాకు ప్రాంతంలోగాని జిల్లాలోగాని గిరిజన ప్రతినిధిని మొత్తుకొనుట ఆస్థానానికి అధ్యక్షునిగా ఎన్నుకోనబడుటానికి మాత్రమే ఈ ఎన్నికలలో పాల్గొనే అధికారముంటుంది

ఎన్నుకొనబడువారు

చట్టంలోని సెక్షన్ 4 సబ్ సెక్షన్ 1 క్లాజు (iii) ననుసరించి పరిషత్రమంలో ఈక్రింద నదర్శించిన ఆరుగురిని ఎన్నుకొనవలసియుంటుంది

(ఎ) ఒక మహిళ
(బి) ఒక హరిజన ప్రతినిధి
(సి) ఒక గిరిజన ప్రతినిధి లేక నిర్ణీత శాతం గిరిజన జనాభా ఉన్నది లేనిచో జిల్లా కలెక్టర్ చే నియమింపబడినవారు ఉంటారు

నోటు — రద్దు చేయబడిన లేక సూపర్‌సీడ్ చేయబడిన గ్రామాలకు గాని టౌన్ కమిటీలకు గానీ, పంచాయితీ ఏర్పడిన గ్రామానికిగానీ అన్నింటికి విడివిడిగా ప్రతినిధులను నియమిస్తారు ఆ రోజు పరిషత్ సమావేశమవుతున్న పంచాయితీకి గానీ టౌన్ కమిటీకి గానీ ఏదైనా కారణంవల్ల అధ్యక్ష స్థానం ఖాళీ పడియున్న ఎడల ఆ కమిటీల తరఫున ఉపాధ్యక్షుడు పాల్గొనవలియేదు జిల్లాకలెక్టర్ ప్రతినిధిని నియమించ వీలులేదు సాధారణ పద్ధతిలో అస్థానానికి అధ్యక్షునిగా ఎన్నుకోనబడుటానికి మాత్రమే ఈ ఎన్నికలలో పాల్గొనే అధికారముంటుంది

ఎన్నుకొనబడువారు

చట్టంలోని సెక్షన్ 4 సబ్ సెక్షన్ 1 క్లాజు (iii) ననుసరించి పరిషత్రమంలో ఈక్రింద నదర్శించిన ఆరుగురిని ఎన్నుకొనవలసియుంటుంది

(ఎ) ఒక మహిళ
(బి) ఒక హరిజన ప్రతినిధి
(సి) ఒక గిరిజన ప్రతినిధి లేక నిర్ణీత శాతం గిరిజన జనాభా ఉన్నది లేనిచో జిల్లా కలెక్టర్ చే నియమింపబడినవారు ఉంటారు
(డి) పరిపాలన, ప్రజాభివృద్ధి లేక సమాజ సేవలో అనుభవమున్న ఇద్దరు వ్యక్తులు ఆ ఇరువురిలో ఒకరు మహిళయై యుండాలి
(యి) ఆ బ్లాక్ ప్రాంతంలో పని చేయుచున్న ఏదైనా ఒక సహకార సంఘ సభ్యుడు ఒకరు

ఎన్నుకొన బడవలసిన సభ్యులకు అనర్హతలు

చట్టంలోని సెక్షన్ 9 ననుసరించి ఈదిగువ నుదహరించబడిన స్వభావములను కల్గియున్న వారందరూ సభ్యులుగా ఎన్నుకొన బడుటకు అర్హులు

1 సైతిక పతనమును సూచించు యేదైనా నేరమునకు ఆరుమాసములకు పైబడిన జైలుశిక్ష ఏదైనా క్రిమినల్ కోర్టుచే విధింపబడినవారు లేక ఆ శిక్ష అనుభవించి అయిను సంవత్సరములు గడించనివారు కాని అపీలులో ఆ శిక్ష రద్దుచేయబడినను క్షమింపబడినను ఈ అనర్హత వర్తించదు ఈ అనర్హత కలిగియున్న వారికి ప్రభుత్వం అవసరమనుకుంటే ఒక ఆర్డరుద్వారా ఆ వర్తింపకుండా చేయవచ్చు
2 అరవు మూగ, చెవిటి, పిచ్చివాడు లేక కుష్టురోగి అయినయెడల
3 అరవు దివాలాదీసిన వ్యక్తిగా ఏదైనా కోర్టులో నిర్ణయింపబడిన యెడల
4 ఆ పంచాయితీ సమితి తరఫున డబ్బుతీసుకొని పనిచేయుచున్న లేక పంచాయితీకి వ్యతిరేకముగా కాంట్రాక్టు కాని
5 క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 1898 ననుసరించి గౌరవమేజస్ట్రేటుగా ఉంటూ ఆ బ్లాక్ ఏరియా మొత్తం పైగానీ కొంతపైగానీ అధికారమును కలిగియున్నవారు
6 ఆరోజు పంచాయితీ సభ్యత్వమును కలిగియున్న సభ్యుని నౌకరు లేక యజమాని, అతనికింద పనిచేయుచున్న అధికారి లేక అతనిపై ఇధికారి

ఎన్నిక జరుగు విధానం

ఈ ఎన్నికల మీటింగును ఏదైనా ఒక కలెక్టరుగానీ, జిల్లా కలెక్టర్‌చే నియమింపబడిన వేరొక గెజిటెడ్ ఆఫీసరుగానీ ఎంతస్తారు వారే అధ్యక్షత వహిస్తారు ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసరుగా ఉంటారు సమావేశానికి 10 రోజుల నోటీసు యిస్తారు సమావేశం జరిగే రోజు అందులో చేరియుండదు సమావేశం పంచాయితీ సమితి కార్యాలయంలో జరుగుచుంది ప్రొసీడింగ్ ఆఫీసరు ఓటింగు పద్ధతి లేదు సభ్యుల ఎన్నిక సెక్షన్ 4 సబ్ సెక్షన్ 1 క్లాజు (iii) లో చూపబడిన వరుస ప్రకారం ఒకటి తరువాత ఒకటి విడివిడిగా జరుపుతారు గిరిజన సభ్యుని ఎన్నుకొనుటకు తగినంత జనాభా లేనిచో జిల్లా కలెక్టర్ ప్రకటించినయెడల హరిజన సభ్యునితో పాటు గిరిజన సభ్యుని స్థానములో మరొక హరిజన సభ్యుని ఇద్దరిని కలిపి ఒకేసారి ఎన్నిక జరుపుతారు అంటే ఈ సందర్భంలో ఓటర్లకు రెండు ఓట్లు ఉంటవి సోషల్ వర్కర్సును ఎన్నుకొను సందర్భంలో మొదట స్త్రీ సభ్యురాలిని ఎన్నుకొనిన తరువాత మగవారి ఒక సభ్యుని ఎన్నుకొంటారు (రూల్ 2, 3) ఈ క్రింది అర్హతలలో ఒకటి తరువాత ఒకటి విడివిడిగా జరుగుతవి

1 ఒక మహిళ
2 ఒక హరిజన ప్రతినిధి
3 ఒక గిరిజన ప్రతినిధి లేక నిర్ణీత శాతం జనాభా లేదని జిల్లాకలెక్టర్ ప్రకటించిన యెడల 2, 3 వంతులను కలిపి ఇద్దరు హరిజన ప్రతినిధులను
4 ఒక సోషల్ వర్కర్ మహిళ
5 మరొక సోషల్ వర్కర్
6 సహకారసంఘ ప్రతినిధి

పై స్థానములలో ఎన్నికలు జరుగు సందర్భంలో ప్రతి అభ్యర్థిని ఒక సభ్యుడు ప్రతిపాదించవలె మరొక సభ్యుడు బలపర్చవలె అభ్యర్థి కూడా తాను ఫలానా స్థానమునకు పోటీచేయుటకు అంగీకరిస్తున్నట్లు వ్రాత పూర్వకంగా ప్రతిపాదనద్వారా ప్రిసైడింగ్ ఆఫీసరుకు తెలుపవలె దానిపై ప్రతిపాదకుడు కూడా తాను ప్రతిపాదిస్తున్నట్లుగా వ్రాసి సంతకము చేయవలె అట్టి ప్రతిపాదనను ఆ మీటింగులో ఉన్న మరొక సభ్యుడు బలపర్చవలె ప్రతిపాదనా పత్రమైపై బలపర్చువారి సంతకము ఉండవలసిన అవసరము లేదు ప్రతిపాదనా పత్రము కు రూల్సులో ప్రత్యేకమైన నమూనా ఏమీ లేదు

చట్ట సమ్మతముగా ప్రతిపాదింపబడిన అభ్యర్థి పత్రాలను ప్రిసైడింగ్ ఆఫీసరు త్రోసివేస్తాడు హరిజన స్థానానికి, గిరిజన స్థానానికి నామినేషన్లు వేసిన అభ్యర్థులు హరిజనులు గానీ, గిరిజనులు కానీ అవునా కాదా యను నది ప్రిసైడింగ్ ఆఫీసరు ధృవపర్చుకుంటాడు చట్ట సమ్మతముగా ప్రతిపాదింపబడి బలపర్చబడిన అభ్యర్థి పత్రముల వివరములను ప్రిసైడింగ్ ఆఫీసర్ మీటింగులో చదివి వినిపిస్తాడు (రూల్ 4)

నామినేషన్‌లు ప్రతిపాదించే సందర్భంలో ముందే ఈ క్రింది జాగ్రత్తలు తీసుకొనవలసి అవసరం

1 ఎన్నుకొనబడవలసిన వారికి ఉండవలసిన అనర్హతల గురించి చట్టంలో ఉన్న వివరాలు జాగ్రత్తగా చూడవలసి అవి దృష్టిలోనుంచుకొనవలెను
2 హరిజన లేక గిరిజన అభ్యర్థిని ప్రతిపాదిస్తున్న ఎడల అతను అడే తలలకు కు చెందిన వాడనునది తెలియ చేయురీతిగా ఏదైనా ఒక మేజిస్ట్రేటు నుండి సర్టిఫికెట్ పొంది ప్రతిపాదనా పత్రము కు జోడించడం
3 సహకారసంఘ సభ్యుని స్థానానికి అభ్యర్థిని ప్రతిపాదిస్తున్న పుడు అతను ఫలానా సహకార సంఘంలో సభ్యుడు అనునది తెలియజేయురీతిగా లో ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ లేక మరొక అధికారినుండి సర్టిఫికెటు పొంది ప్రతిపాదనా పత్రమునకు జోడించడం

నోటు పై రెండు విషయాలు చట్టంలోగాని రూల్సులోగానీ లేవు కాని మనజాగ్రత్తలో మనం ఉండడం మంచిదనే అభిప్రాయంతో నూచిస్తున్నాను

(4) ప్రతిపాదన కు అభ్యర్థి అంగీకారం వ్రాత పూర్వకంగా ఉండాలని రూల్సులో ఉంది మనం అభ్యర్థి నంతకంలోనే నామినేషన్ పత్రి దాఖలు చేస్తాం అయినా గత పంచాయితీ ఎన్నికల అనుభవాన్నిబట్టి సంతకం అతనిది అవునా కాదా అను మీమాంస వచ్చినప్పుడు అభ్యర్థిని స్వయంగా ప్రిసైడింగ్ ఆఫీసర్ముందు హాజరు పరచుటకు అవసరమగు మీటింగు స్థలానికి సమీపంలో అభ్యర్థులు కూడా ఉండేటట్లు చూచేటం మంచిది

ఓటింగుజరిగే విధానం

నిర్ణీత స్థానములసంఖ్యకు సరిపోను అభ్యర్థి పత్రాలు వచ్చినయెడల వారు ఎన్నుకొనబడినట్లుగా ప్రకటిస్తారు అవసర సంఖ్యకు తక్కువవచ్చినను అవచ్చినంతవరకు ఎన్నుకొనబడినట్లుగా ప్రకటిస్తారు తరువాతగా నామినేషన్ పత్రాలు రానందున ఖాళీగాఉన్న మిగతా స్థానాలకు ప్రిసైడింగ్ ఆఫీసరు పెంటనే ఎన్నికలు జరపవచ్చు లేదా పంచాయితీ సమితియొక్క తరువాత సమావేశమునకు వాయిదా వేయవచ్చు (రూల్ 5, 6)

నామినేషన్ పత్రాలు నిర్ణీత సంఖ్యకు మించి వచ్చిన యెడల రహస్య పద్ధతిని అప్పుడే ఎన్నికలు జరుపుతారు అభ్యర్థులందు ప్రేక్షకులు ప్రిసైడింగ్ ఆఫీసరు అక్షర క్రమంలో పేర్చి పేర్లకు వరుస సంఖ్యలు వేయాయిస్తారు వరుస సంఖ్యలను అభ్యర్థుల పేర్లను మీటింగులో సభ్యులందరూ చదివి వినిపిస్తారు (రూల్-7)

ప్రిసైడింగ్ ఆఫీసరు ఓటువేయుటకు అనువుగాఉండి సీలు చెడగొట్టకుండా ఓట్లను బయటకు తీయు వీలు ఉండవలు వంటి పెట్టె కొనదానిని బ్యాలెట్ బాక్సుగా పెట్టారు దానిని సీల్ చేయుటకు ముందు లోపలి అరి ఖాళీగా ఉన్నట్లు అక్కడ హాజరైయున్న సభ్యుల కందరికి చూపుతారు తరువాత దీనిని సీల్ చేసి తరువు, సభ్యులందరికి కనపడు స్థలములో పెట్టారు ఓటింగు పేపరుపై పోటీచేయుచున్న అభ్యర్థులందరి పేర్లు వారి వరుస సంఖ్యలు టైప్ చేయబడినవానీ, అందరికి తెలియునట్లుగా వ్రాయబడినవానీ ఉంటుంది ఆ ఓటు కాగితములపై ప్రిసైడింగ్ ఆఫీసర్ గుర్తుకొరకుగాను ముద్రకూడా వేస్తారు ఓటింగ్ (బ్యాలట్) పేపర్ ఈ క్రింది నమూనాలో ఉంటుంది

పేరు	ఓటు
1	
2	
3	

ఈ బ్యాలట్ పేపరును సభ్యులు ఒకరితరువాత ఒకరు తీసుకొని ఓటు నమోదు చేయుటకు ప్రత్యేకింపబడిన రహస్య స్థలమునకు వెళ్ళి అక్కడ తాను ఓటు చేయవలసిన అభ్యర్థికి లేక అభ్యర్థులకు ఎదురుగా గుర్తులేక గుర్తులు పెట్టి రహస్యము బయటపడకుండగా ఓటు కాగితము మడిచి తీసుకొనివచ్చి అందులో ప్రత్యేకింపబడిన పెట్టెలో వేయాలి చదువురానివారు ఆరోగ్యంగా అసక్తులైనవారు కోరితే ప్రిసైడింగ్ ఆఫీసర్ ఓటు నమోదుచేయుటలోను, పెట్టెలో వేయుటలోను తోడ్పడ్డాడు (రూల్ 8)

ఈ సందర్భంలో సభ్యులందరు ఒక విషయమును గుర్తుంచుకొనటం అవసరం హరిజన ప్రతినిధిని ఎన్నుకొనుటకు తగినంత జనాభాలేదని నిరాకరింపబడి ఆ స్థానమునకుకూడా హరిజన ప్రతినిధి ఎన్నుకొనబడునప్పుడు మాత్రమే రెండు సీట్లకు కలిపి ఎన్నికలు జరుపుతారు రెండు ఓటు వేయవలసియుంటుంది మిగతా అన్ని సందర్భాలలోను ఓటింగు ఒక్కరికొరకు మాత్రమే జరుగుతుంది ఒక్క ఓటే వేయవలసి యుంటుంది

పోటీ చేయుచున్న అభ్యర్థుల వరుస సంఖ్య నిర్ణయించి ప్రస్తావన అభ్యర్థి పేరుకు అభ్యర్థి పేరుకు మధ్యన జాడీన వేసుచేయుగీటులు సమానాలలో లేవు కావున ఓటు వేయుసభ్యుడు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఆ ఓటు రద్దుఅపోయే ప్రమాదం ఉంది కావున తాము ఓటు చేయవలసిన అభ్యర్థి పేరును జాగ్రత్తగా చూచుకొని ఖచ్చితంగా దానికి ఎదురుగా వేయాలి లేదా ఆ పేరుకు అనుకొనిగానీ పేరుపైనగాని గుర్తు పెట్టాలి

ఓట్లు లెక్కించు విధానం

ఓటింగు అయిపోవడంతోనే ప్రిసైడింగ్ ఆఫీసరు అక్కడ హాజరైన సభ్యుల సమక్షంలో పెట్టె తెరుస్తాడు ఆ పెట్టెలోనుండి ఎన్ని ఓట్లు వెల్లడి ఒక స్టేటుమెంటును వ్రాస్తారు ఈ క్రింది సందర్భాలలో ఓటు పేపరు రద్దుపర్చబడుతుంది

1 ఓటు కాగితముపై ఓటరు సంతకము చేసినను, ఇది ఫలానా వారు చేసినారనునది తెలుసుకొనగల్గు రీతిగా దానిపై ఏమైనా వ్రాసినను, గుర్తు చేసినను
2 ఎన్నుకొనబడవలసిన సభ్యుని మించి అభ్యర్థులకు ఎదురుగా గుర్తులు పెట్టినను,
3 ఓటు ఎవరికి చేశారనునది తెలుసుకొనుటకు వీలులేని రీతిగా గుర్తు చేసినను,
4 అసలే ఓటువేయుచేయకున్నను,
5 ప్రిసైడింగ్ ఆఫీసర్ గుర్తు కొరకు ఓటుపేపరుపై వేసిన ముద్ర దానిపైన లేకున్నను
ఓట్ల పరిశీలన తరువాత సక్రమంగా ఉన్న ఓట్లను లెక్కించి ఎవరికి ఎక్కువ వోట్లువస్తే వారు గెల్చినట్లుగా ప్రకటిస్తారు ఇరువురిని ఎన్నుకొనవలసియున్నచో తరువాత అధికంగా నామినేషన్ పత్రాలు రానందున ఖాళీగాఉన్న మిగతా స్థానాలకు ప్రిసైడింగ్ ఆఫీసరు వెంటనే ఎన్నికలు జరపవచ్చు లేదా పంచాయితీ సమితియొక్క తరువాత సమావేశమునకు వాయిదా వేయవచ్చు (రూల్ 5, 6)

నామినేషన్ పత్రాలు నిర్ణీత సంఖ్యకు మించి వచ్చిన యెడల రహస్య పద్ధతిని అప్పుడే ఎన్నికలు జరుపుతారు అభ్యర్థులందు ప్రేక్షకులు ప్రిసైడింగ్ ఆఫీసరు అక్షర క్రమంలో పేర్చి పేర్లకు వరుస సంఖ్యలు వేయాయిస్తారు వరుస సంఖ్యలను అభ్యర్థుల పేర్లను మీటింగులో సభ్యులందరూ చదివి వినిపిస్తారు (రూల్-7)

ప్రిసైడింగ్ ఆఫీసరు ఓటువేయుటకు అనువుగాఉండి సీలును చెడగొట్టకుండా ఓట్లను బయటకు తీయు వీలు ఉండవలు వంటి పెట్టె కొనదానిని బ్యాలెట్ బాక్సుగా పెట్టారు దానిని సీల్ చేయుటకు ముందు లోపలి అరి ఖాళీగా ఉన్నట్లు అక్కడ హాజరైయున్న సభ్యులందరికి చూపుతారు తరువాత దీనిని సీల్ చేసి తరువు, సభ్యులందరికి కనపడు స్థలములో పెట్టారు ఓటింగు పేపరుపై పోటీచేయుచున్న అభ్యర్థులందరి పేర్లు వారి వరుస సంఖ్యలు టైప్ చేయబడినవానీ, అందరికి తెలియునట్లుగా వ్రాయబడినవానీ ఉంటుంది ఆ ఓటు కాగితములపై ప్రిసైడింగ్ ఆఫీసర్ గుర్తుకొరకుగాను ముద్రకూడా వేస్తారు ఓటింగ్ (బ్యాలట్) పేపర్ ఈ క్రింది నమూనాలో ఉంటుంది

పేరు	ఓటు
1	
2	
3	

ఈ బ్యాలట్ పేపరును సభ్యులు ఒకరితరువాత ఒకరు తీసుకొని ఓటు నమోదు చేయుటకు ప్రత్యేకింపబడిన రహస్య స్థలమునకు వెళ్ళి అక్కడ తాను ఓటు చేయవలసిన అభ్యర్థికి లేక అభ్యర్థులకు ఎదురుగా గుర్తులేక గుర్తులు పెట్టి రహస్యము బయటపడకుండగా ఓటు కాగితము మడిచి తీసుకొనివచ్చి అందులో ప్రత్యేకింపబడిన పెట్టెలో వేయాలి చదువురానివారు ఆరోగ్యంగా అసక్తులైనవారు కోరితే ప్రిసైడింగ్ ఆఫీసర్ ఓటు నమోదుచేయుటలోను, పెట్టెలో వేయుటలోను తోడ్పడ్డాడు (రూల్ 8)

ఈ సందర్భంలో సభ్యులందరు ఒక విషయమును గుర్తుంచుకొనటం అవసరం హరిజన ప్రతినిధిని ఎన్నుకొనుటకు తగినంత జనాభాలేదని నిరాకరింపబడి ఆ స్థానమునకుకూడా హరిజన ప్రతినిధి ఎన్నుకొనబడునప్పుడు మాత్రమే రెండు సీట్లకు కలిపి ఎన్నికలు జరుపుతారు రెండు ఓటు వేయవలసియుంటుంది మిగతా అన్ని సందర్భాలలోను ఓటింగు ఒక్కరికొరకు మాత్రమే జరుగుతుంది ఒక్క ఓటే వేయవలసి యుంటుంది

పోటీ చేయుచున్న అభ్యర్థుల వరుస సంఖ్య నిర్ణయించి ప్రస్తావన అభ్యర్థి పేరుకు అభ్యర్థి పేరుకు మధ్యన జాడీన వేసుచేయుగీటులు సమానాలలో లేవు కావున ఓటు వేయుసభ్యుడు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఆ ఓటు రద్దుఅపోయే ప్రమాదం ఉంది కావున తాము ఓటు చేయవలసిన అభ్యర్థి పేరును జాగ్రత్తగా చూచుకొని ఖచ్చితంగా దానికి ఎదురుగా వేయాలి లేదా ఆ పేరుకు అనుకొనిగానీ పేరుపైనగాని గుర్తు పెట్టాలి

ఓట్లు లెక్కించు విధానం

ఓటింగు అయిపోవడంతోనే ప్రిసైడింగ్ ఆఫీసరు అక్కడ హాజరైన సభ్యుల సమక్షంలో పెట్టె తెరుస్తాడు ఆ పెట్టెలోనుండి ఎన్ని ఓట్లు వెల్లడి ఒక స్టేటుమెంటును వ్రాస్తారు ఈ క్రింది సందర్భాలలో ఓటు పేపరు రద్దుపర్చబడుతుంది

1 ఓటు కాగితముపై ఓటరు సంతకము చేసినను, ఇది ఫలానా వారు చేసినారనునది తెలుసుకొనగల్గు రీతిగా దానిపై ఏమైనా వ్రాసినను, గుర్తు చేసినను
2 ఎన్నుకొనబడవలసిన సభ్యుని మించి అభ్యర్థులకు ఎదురుగా గుర్తులు పెట్టినను,
3 ఓటు ఎవరికి చేశారనునది తెలుసుకొనుటకు వీలులేని రీతిగా గుర్తు చేసినను,
4 అసలే ఓటువేయుచేయకున్నను,
5 ప్రిసైడింగ్ ఆఫీసర్ గుర్తు కొరకు ఓటుపేపరుపై వేసిన ముద్ర దానిపైన లేకున్నను
ఓట్ల పరిశీలన తరువాత సక్రమంగా ఉన్న ఓట్లను లెక్కించి ఎవరికి ఎక్కువ వోట్లువస్తే వారు గెల్చినట్లుగా ప్రకటిస్తారు ఇరువురిని ఎన్నుకొనవలసియున్న చోటనే అధికంగా నామినేషన్ పత్రాలు రానందున ఖాళీగాఉన్న మిగతా స్థానాలకు ప్రిసైడింగ్ ఆఫీసరు వెంటనే ఎన్నికలు జరపవచ్చు లేదా పంచాయితీ సమితియొక్క తరువాత సమావేశమునకు వాయిదా వేయవచ్చు (రూల్ 5, 6)

నామినేషన్ పత్రాలు నిర్ణీత సంఖ్యకు మించి వచ్చిన యెడల రహస్య పద్ధతిని అప్పుడే ఎన్నికలు జరుపుతారు అభ్యర్థులందు ప్రేక్షకులు ప్రిసైడింగ్ ఆఫీసరు అక్షర క్రమంలో పేర్చి పేర్లకు వరుస సంఖ్యలు వేయాయిస్తారు వరుస సంఖ్యలను అభ్యర్థుల పేర్లను మీటింగులో సభ్యులందరూ చదివి వినిపిస్తారు (రూల్-7)

ప్రిసైడింగ్ ఆఫీసరు ఓటువేయుటకు అనువుగాఉండి సీలును చెడగొట్టకుండా ఓట్లను బయటకు తీయు వీలు ఉండవలు వంటి పెట్టె కొనదానిని బ్యాలెట్ బాక్సుగా పెట్టారు దానిని సీల్ చేయుటకు ముందు లోపలి అరి ఖాళీగా ఉన్నట్లు అక్కడ హాజరైయున్న సభ్యులందరికి చూపుతారు తరువాత దీనిని సీల్ చేసి తరువు, సభ్యులందరికి కనపడు స్థలములో పెట్టారు ఓటింగు పేపరుపై పోటీచేయుచున్న అభ్యర్థులందరి పేర్లు వారి వరుస సంఖ్యలు టైప్ చేయబడినవానీ, అందరికి తెలియునట్లుగా వ్రాయబడినవానీ ఉంటుంది ఆ ఓటు కాగితములపై ప్రిసైడింగ్ ఆఫీసర్ గుర్తుకొరకుగాను ముద్రకూడా వేస్తారు ఓటింగ్ (బ్యాలట్) పేపర్ ఈ క్రింది నమూనాలో ఉంటుంది

పేరు	ఓటు
1	
2	
3	

ఈ బ్యాలట్ పేపరును సభ్యులు ఒకరితరువాత ఒకరు తీసుకొని ఓటు నమోదు చేయుటకు ప్రత్యేకింపబడిన రహస్య స్థలమునకు వెళ్ళి అక్కడ తాను ఓటు చేయవలసిన అభ్యర్థికి లేక అభ్యర్థులకు ఎదురుగా గుర్తులేక గుర్తులు పెట్టి రహస్యము బయటపడకుండగా ఓటు కాగితము మడిచి తీసుకొనివచ్చి అందులో ప్రత్యేకింపబడిన పెట్టెలో వేయాలి చదువురానివారు ఆరోగ్యంగా అసక్తులైనవారు కోరితే ప్రిసైడింగ్ ఆఫీసర్ ఓటు నమోదుచేయుటలోను, పెట్టెలో వేయుటలోను తోడ్పడ్డాడు (రూల్ 8)

ఈ సందర్భంలో సభ్యులందరు ఒక విషయమును గుర్తుంచుకొనటం అవసరం హరిజన ప్రతినిధిని ఎన్న

పంచాయితీ ఎన్నికలు

ఉప్పుగుండూరు

ఒంగోలు తాలూకా ఉప్పుగుండూరు పంచాయితీ అధ్యక్షులుగా శ్రీ గోగినేని వ్యాసాభక్తిరాజుగారిని (కమ్యూనిస్టు) ఎన్నుకున్నారు గత 6 సంవత్సరాల నుండి వీరు అధ్యక్షులుగా వున్నారు

సభ్యులు శ్రీయుతులు పిబ్బిశెట్టి కనకయ్య, జేరకొండ నాగయ్య, మూసు బారి శాఖమయ్య, కొలకలూరి పిచ్చయ్య, కొప్పాల జాకబ్, యెంగిశెట్టి సుబ్బారావు, బెల్లం నిత్యయ్య, కొల్లూరి కనకేశమ్మ (స్త్రీ సభ్యురాలు)

తుర్పూరు

గుంటూరుజిల్లా తుర్పూరుగ్రామ పంచాయితీ అధ్యక్షులుగా శ్రీ మందపాటి రామారావుగారు ఎన్నికైనారు

సభ్యులు శ్రీయుతులు జమ్ముల కనుకనాథరావు, పద్దిగేని లక్ష్మయ్య, కాడిదగేని రామకయ్య, కొమ్మిశెట్టి శీతారామయ్య, జమ్ముల వెంకటేశ్వరరావు, రావెల సోమయ్య, మేరగ రామయ్య, కంటేటి నరసింహం, షేక్ హుసేనబీ (స్త్రీ సభ్యురాలు)

పాలవేములు

అనంతపురం జిల్లా పాలవేముల పంచాయితీకి శ్రీయుతులు యస్. పెద్దరామిరెడ్డి (అధ్యక్షులు, తాలూకా కమ్యూనిస్టుకమిటీ సభ్యులు), దేవరింట నారాయణరెడ్డి (ఉపాధ్యక్షులు), సామిరెడ్డి క్రిష్ణారెడ్డి, బి. వెంకట్రారెడ్డి, బి. చిన్న వలపరెడ్డి, పి. చన్నారెడ్డి, కేశాటి చిన్న మునిరెడ్డి, శ్రీమతి ఎం. వెంకటసుబ్బమ్మగార్లు ఎన్నికయ్యారు

మేళ్ళవాగు

వినుకొండ తాలూకా మేళ్ళవాగు పంచాయితీ ఎన్నికలలో మనగురు కమ్యూనిస్టు అభ్యర్థులు గెలుపొందారు

కొత్తపేట తాలూకా పంచాయతీల స్త్రీ సభ్యురాండ్రు

పెనుగుడూడి, అక్టోబరు 1

తూర్పు గోదావరిజిల్లా కొత్తపేట తాలూకాలోని యీ దిగువ పంచాయితీలకు మహిళాసభ్యురాండ్రుగా క్రింది వారు ఏకగ్రీవముగా ఎన్నికైనారు

రావులపాడు శ్రీమతి సెక్కంటి మంగమ్మ, పొడగట్లపల్లి శ్రీమతి పెమ్మత్స మంగయ్యమ్మ, లక్ష్మీపోలవరం శ్రీమతి సెక్కంటి జగదీశ్వరి, వెదులేశ్వరం శ్రీమతి ఇళ్ళరాజమ్మ, కోనరాజులంక శ్రీమతి యార్లగడ్డ సుందరమ్మ, రావులపాలెం శ్రీమతి కోట సత్తెమ్మ, పూడలంక శ్రీమతి కొవులగడ్డ వెంకమ్మ, కార్కిడిమిల్లి శ్రీమతి పెమ్మత్సలక్ష్మాయమ్మ, మందపల్లి (పోటీలో) శ్రీమతి శింకంచిన అమ్మణిగార్లు

రేడియో

మంగళవారం, అక్టోబరు 6

విజయవాడ

ఉదయం 6-30 సుప్రభాతం 6-40 భక్తిరంజని (హైదరాబాదు కేంద్రం) 7-0 తెలుగు, 7-15 ఎ. వి. ఎస్. కృష్ణారావు వయోలిన్ 7 45 సంగీత శిక్షణ, 8-0 అం. వా. 8-15 హిందీ, మధ్యాహ్నం 12-30 కార్మికులకు 1-0 మేరంటమ్ పాట, యువతీ యువకులకు ఉన్నత విద్య చర్చ ఆధునిక గేయం, పేక్స్ ఎయిర్ డెస్టీ మోగా ఏరిన పూలు, మంగళం 1-30 మానికొండ కవులాలపి 1-50 తెలుగు 3 30 వేణువు నిలయ విద్వాంసుడు సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ, 6-15 గ్రామస్థులకు 7-0 తెలుగు; 7-15 గ్రామస్థులకు 7-30 సాహిత్యసంధిని సారస్వత కార్యక్రమం (హైదరాబాదు కేంద్రం) 7-45 బాలబృందం 8 0 ఎ. వి. ఎస్ కృష్ణారావు వయోలిన్ 8 30 స్వర్ణ-శ్రోతల కోరిక పాటలు 9-0 అం. వా. 9-15 అనుపమ గీతగోవిందం, 9-30 ఏ. ఐ. ఆర్. వాద్యబృందం, 10 0 మానికొండ కవులాలపి 10 30 సమాప్తి

హైద్రాబాద్ - (బి)

ఉదయం 6-30 హైదరాబాదు కేంద్రం 6-40 భక్తిరంజని 7-0 తెలుగు, 7-15 ఎ. వి. ఎస్ కృష్ణారావు వయోలిన్ 7 45 సంగీత శిక్షణ, 8-0 అం. వా. 8-15 హిందీ, మధ్యాహ్నం 12-30 కార్మికులకు 1-0 మేరంటమ్ పాట, యువతీ యువకులకు ఉన్నత విద్య చర్చ ఆధునిక గేయం, పేక్స్ ఎయిర్ డెస్టీ మోగా ఏరిన పూలు, మంగళం 1-30 మానికొండ కవులాలపి 1-50 తెలుగు 3 30 వేణువు నిలయ విద్వాంసుడు సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ, 6-15 గ్రామస్థులకు 7-0 తెలుగు; 7-15 గ్రామస్థులకు 7-30 సాహిత్యసంధిని సారస్వత కార్యక్రమం (హైదరాబాదు కేంద్రం) 7-45 బాలబృందం 8 0 ఎ. వి. ఎస్ కృష్ణారావు వయోలిన్ 8 30 స్వర్ణ-శ్రోతల కోరిక పాటలు 9-0 అం. వా. 9-15 అనుపమ గీతగోవిందం, 9-30 ఏ. ఐ. ఆర్. వాద్యబృందం, 10 0 మానికొండ కవులాలపి 10 30 సమాప్తి

విముక్త జాతులు - ప్రభుత్వ దృక్పథం

సమాజంలో అట్టడుగున పడిఉన్న ఎరుకల, యానాది, సుగాలి, చెంచు, కోయ, గడబ, బడగ, బగట, యిరుల ఇత్యాది ఆదివాసుల అభివృద్ధికి పంచవర్ష ప్రణాళికల్లో మన ప్రభుత్వం కొంతడబ్బు కేటాయించింది అయితే యీ ప్రణాళికా కార్యక్రమం రూపొందించడానికి ముందు ఆదివాసి జాతుల సంస్కృతిని సాంప్రదాయాలను, వారి సాంఘిక, ఆర్థిక సమస్యలను సరిగా అర్థ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది

ఒకేభాష సంస్కృతులు, సాంప్రదాయాలు, ఆచార అలవాట్లు, సాంఘిక, ఆర్థిక స్థితిగతులు గలిగిన ఎరుకల, యానాది, సుగాలిజాతులను ఆంధ్రప్రాంతంలో షెడ్యూల్డుజాతులుగను, తెలంగాణాలో షెడ్యూల్డు తెగ (విముక్త) జాతులుగను పరిగణింపబడుతున్నారు షెడ్యూల్డు జాతులైన తెగలకు నివేశస్థలాలు, ఉచిత గృహనిర్మాణాలు, విద్యా, వైద్య, ఉద్యోగం మున్నగు అవకాశాలు, హాస్టల్ సౌకర్యాలు, ఉచిత ఆర్థిక సహాయము లభిస్తున్నాయి

కాని విముక్త జాతులైనవారికి మాత్రం ఆ సౌకర్యాలేమీ అత్తిగా లేకపోవడం విచారకరం దురదృష్టకరమైన యీ కారణమే పరిహరించ విధానాన్ని సమస్యాపర్యవసానమైపోవడం వల్ల జరిగిందనేది నిర్వివాదాంశం మన ఆంధ్ర ప్రభుత్వంగాని కేంద్ర ప్రభుత్వంగాని తగిన శ్రద్ధ తీసుకున్నట్లయితే యీ పాక్షిక విధానం లేకపోయేది

వెజ్జానిక విశాఖపట్నం, మేధస్సు, జాగరూకత మున్నగు స్థితిగతుల అభివృద్ధి విషయంలో మానవజాతికి విద్యయే మూలం సమాజంలో యీ మాటే శిరస్థ జాతి ప్రజలు మానవ మాత్రులుగా జీవించాలంటే ఇటువంటి విద్యాతత్వాలను పెంపొందింపజేయటం వారికి శిక్షించాలి ఏ ఆధారంలేని యీ జాతి ఎల్లలకు అని సైకిట్ మేధేజిస్టులవారిని కానీయండి, ప్రభుత్వంవారిని కానీయండి ఉచిత హాస్టల్ వసతులు అతిముఖ్యమైనవి

ఆంధ్ర ప్రాంతంలో హరిజన వెనుకబడిన, యితర్జాతి జాతుల హాస్టళ్లు మొత్తం 518 వుంటే తెలంగాణాలో 14 మాత్రమే వున్నాయి తెలంగాణాకు సంబంధించి కంటగరకు ఖమ్మం జిల్లా, వైరా లో గత సంవత్సరం స్థాపించబడిన ఒకే ఒక ఆదివాసి బాలికల హాస్టల్ మాత్రమే యీ విముక్త జాతులకు సంబంధించినదిగా ఉంది

ఆంధ్రప్రదేశ్ మొత్తంలో హాస్టళ్ళ సౌకర్యం పొందుతూన్న షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డుజాతుల వెనుకబడిన జాతుల విద్యార్థుల 20 శాతంకంటే యీ విముక్త (మాజీనేరస్థ) జాతుల విద్యార్థుల సంఖ్య ఇరవై విదుమాత్రమే అంటే మాజీ ఒక్కరు సూడా చేరిపోవడంగమనించదగ్గ విషయం వాస్తవంగా సమాజంలో యీ జాతులకు విద్యాభివృద్ధి ఏ మాత్రం కలుగలేదు పరిశీలనా దాని వాసన సూడా పొడసూపలేదనే విషయం దీన్నిబట్టి అంచనా వేసుకోవచ్చు

ఎఱుకల, కడ్డేర యిత్యాది ప్రజలు "మా ఎల్లలు పందులు కాయాలి, పంది ఎరవు చేయాలి గదా, చదువెందు' కంటారు "మాది కాలి-మంగీత పనులం కొట్టై చెయ్యాలి, కట్టుగడ్డలు కట్టుకోవాలి, మా ఆడపిల్లలు చదువుకోవడమే గొప్పతనం" అంటారు లంబాడీ ప్రజానీకం ఈ నాటికీ యీ జాతి ప్రజానీకం యింకటి అజ్ఞానాంధకారంలో మునిగివున్న విషయం అందరికీ తెలిసిందే మన ప్రభుత్వం యీ విముక్తజాతుల విషాదస్థితిని గమనించి 1956 57 నుండి 1958 59 వరకు మాత్రం హాస్టల్ సౌకర్యాన్ని విస్తరింపజేస్తూ తరగతి, వయస్సు, దూరం నిబంధనలు సడలించి ఒకటవ తరగతి విద్యార్థులనుసైతం చేర్చుకొనే సౌకర్యం కలుగజేసింది

కాని, ఆ సౌకర్యం 1958 59 లో అంతమయినందువల్ల ముఖ్యంగా తెలంగాణాలో ఈ జాతుల హాస్టల్ విద్యార్థుల పరిస్థితి నట్టేటనిలచి ట్లుఅయింది అంతేకాదు

హాస్టల్ నిర్వహణలో క్రమశిక్షణ, విముక్త పట్టికి ఏ ఏడింది 6 వ తరగతి అంతకు పైతరగతులవారే గ్రాంటుకు అర్హులని చెప్పబడుతున్నది అంటే గత సంవత్సరం క్రింది తరగతుల్లో గ్రాంటుపొందివున్న విద్యార్థులు ఈ సంవత్సరం నూడా 6 వ తరగతి లోపుగానే ఉండి ఉన్నట్లయితే వారంతా హాస్టల్ విడిచి వెళ్ళిపోవలసిందేనా!

తెలంగాణా మొత్తంగా నూటికి ఒక్కరుగూడా విద్యాగంధమే ఎరగని యీ విముక్త జాతుల్లో 6 వ తరగతి విద్యార్థులెక్కడవున్నారు? ఈ సౌకర్యం యింతటితో రద్దుచేసి తేడి జి. వో. యం. యస్ 1874 ద్వారా విముక్త (మాజీ నేరస్థ) జాతులకు కలుగజేసిన విద్యా, హాస్టల్ సౌకర్యాలు పునరుద్ధరిస్తూ 1959 60 నుండి మరో 5 సంవత్సరాలు పొడిగించాలని, వెంటనే మునుపటిలాగే తరగతి, దూరం, వయస్సు నిబంధనలు సడలిస్తూ 1 వ తరగతి విద్యార్థులను సైతం చేర్చుకొనే అర్హత కల్గిస్తూ ఉత్తరువు విడుదలవుతుందని కోరుతున్నాను

శ్రీ పొన్నా నత్యనారాయణ

ఆర్గనైజర్, ఖమ్మంజిల్లా విముక్తజాతి సంఘం

మహావీర్ లిథోప్రెస్ కార్మికుని తొలగింపు

విజయవాడ, అక్టోబరు 2

విజయవాడలోని మహావీర్ లిథోప్రెస్‌లో పని చేయుచున్న కార్మికులు చట్టబద్ధమైన 8 గంటల పని చేయుటకై వున్నప్పటికి ప్రింటింగ్ సెక్షన్‌లో మాత్రం రోజుకు 9, 10 గంటలు పనిచేయుచున్నారు

ఇటీవల సమ్మెతంగానని విజ్ఞప్తి చేసిన కార్మికులపై యాజమానులు దాడి ప్రారంభించి, ఒక సెక్షన్‌లో పనిచేయు వారిని మరో సెక్షన్‌లో పనిచేయుటకు నిర్బంధించి సమాజాన ఆ సెక్షన్ లోనికి వెళ్ళిన తరువాత నీవు చేసిన పని బాగుండలేదని దానికి మెమోర్యాండాలు వ్రాస్తూ, నోటీసులు అందజేసి, కాటికి సమాధానములు యివ్వకలనిండిగా ఒత్తిడి చేస్తున్నారు

అంతేగాక, కార్మికులు తమలో తాము పని విషయమై మాట్లాడినా నోటీసులు యిస్తున్నారు దీనికి ఫలితంగా బి. శ్రీరాములు అను తరగతులను 8 సంవత్సరాలు సర్వీసు ఉన్నప్పటికి పనినుండి తొలగించారు

గానసోదర కార్మికులు, పట్టణప్రజలు మహావీర్ లిథోప్రెస్ డైరెక్టరు అయిన శ్రీ రామచంద్రరాజు హైకోర్టు గారికి తమ అసమ్మతి తెలియజేయుచూ, కార్మికులకు అండగా ఉండవలసి దిగా పట్టణ ప్రెస్ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ ఎం. సోములుగారు విజ్ఞప్తి చేశారు,

నర్సంపేట వెనుకబడిన జాతుల సంఘం

నర్సంపేట, అక్టోబరు 2

నర్సంపేట తాలూకా వెనుకబడిన జాతులసంఘ సాధారణ సమావేశం శ్రీ పెండెం కట్టయ్యగారి అధ్యక్షతన నర్సంపేటలో జరిగింది ఈ క్రింది వారితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

శ్రీయుతులు పి. రామచంద్రయ్య (అధ్యక్షులు), వై. వెంకట్రాంనరసయ్య (ఉపాధ్యక్షులు) పి. సత్యయ్య (ప్రధాన కార్యదర్శి), జి. సదానందం (సహాయ కార్యదర్శి), ఎ. ప్రభాకరం (కోశాధికారి)

ఓట్లు ఇవ్వనివారికి కరణం బెదరింపు

వినుకొండ, అక్టోబరు 2

వినుకొండ తాలూకా మేళ్ళవాగు పంచాయితీ ఎన్నికలలో తాను నిలబెట్టిన అభ్యర్థికి ఓట్లు ఇవ్వని వారిని బంజరు భూములనుండి వెళ్ళగొట్టిస్తానని, పెనాల్టీలు వేస్తానని గ్రామకరణం బెదరిస్తున్నట్లు శ్రీ బండారు వెంకయ్యగారు తహశీల్దారుకు, డిప్యూటీ కలెక్టరుకు సమర్పించిన ఇచ్చారు కరణంపై తగు చర్య తీసుకొంటామని వారు హామీ ఇచ్చినట్లు తెలిసింది

మేళ్ళవాగులో సెప్టెంబరు 9 వ తేదీన పంచాయితీ ఎన్నికలు జరిగాయి

పంచాయితీ సభ్యులపై సబ్ ఇన్‌స్పెక్టర్ వత్తిడి

అంగడికుర్మల్లి, సెప్టెంబరు 30

నల్లగొండజిల్లా కోదరకొండతాలూకా అంగడికుర్మల్లి పంచాయితీ సభ్యులు తమ పదవులకు రాజీనామా ఇవ్వాలని పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు అనేక విధాల ఒత్తిడి చేస్తున్నాడు

ఈ పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెసువారు పూర్తి మెజారిటీ పొందారు కమ్యూనిస్టు అభ్యర్థులు మొత్తం ఎనిమిది స్థానాలనూ గెలుచుకొన్నారు

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య

అనుబంధ సంఘాలకు సూచనలు

గుంటూరు, అక్టోబరు 3

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కాసిరెడ్డి సత్యనారాయణగారు యిలా ప్రకటిస్తున్నారు

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య మహాసభలు 1960 జనవరిలో జరగనున్నాయి ఈ సమయము 80 వ తేదీలోగా ప్రదేశ్ యువజన సమాఖ్యకు అనుబంధించబడిన సంఘాలు మాత్రమే మహాసభకు ప్రతినిధులను పంపే అవకాశం వుంటుంది

ప్రదేశ్ యువజన సమాఖ్య ఆశయాదర్శాల నంగీకరించి, నిర్ణీతమైన అనుబంధ రుసుము పూర్తిగా చెల్లించిన తరువాతనే అనుబంధించబడటం పూర్తి కాగలదు 100 గాని, అంతకు తక్కువగాని సభ్యత్వంగల సంస్థలకు అనుబంధ రుసుము రు 5 లు, అంతకంటె హెచ్చుసభ్యత్వంగల సంఘాలు 100 పైన ప్రతి 50 మంది సభ్యులకు ఒక రూపాయి చెల్లించాలి

యువజన సమాఖ్య ఆశయాదర్శాల నంగీకరించి కొన్ని అంశాలమీద నేప్రత్యేకంగా కృషిచేసే సంఘాలుకూడా అనుబంధం కావచ్చు

ఇంకా వివరాలు, నిబంధనావళి, విధాన ప్రకటన గ్రంథులు కావలసినవారు "కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య, గుంటూరు - 2' చిరునామాకు వ్రాయాలి

నివేదికలు

ఆంధ్రప్రదేశ్‌లో యువజన సంఘాలు సాధించిన విజయాలపై అఖిల భారత యువజన సమాఖ్యకు ఒక సమగ్రమైన నివేదికను పంపవలసి యున్నది విడివిడిగా అన్ని సంఘాలు అడుగుతుటకు గాని, వివిధ జిల్లా సంఘాలద్వారానే సమాచారం సేకరించుటకుగాని వ్యవధిలేదు అందువలన అన్ని జిల్లా, తాలూకా, గ్రామ యువజన సంఘాలు క్రింది వివరాలు వెంటనే పంపవలసినదిగా కోరుతున్నాను

(1) సంఘం ఎప్పటి నుండి పని జేస్తున్నది (2) రాత్రి పాఠశాలలు ఎప్పుడెప్పుడు నిర్వహించారు, ఎంత మందిఅక్షరాస్యులైనారు (3) గ్రంథాలయాలు - పఠనాలయాల నిర్వహణ (4) ఏ ఏ నాటిక, నాటకాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు జరిపారు (5) ఆట స్థలాల ఏర్పాటు - ఆటల పోటీలు (6) సాంఘిక సేవా కార్యకలాపాలు (7) వ్యసనం మహాయ కార్యక్రమాలు (8) గ్రామపారిశుద్ధ్య కార్యక్రమం (9) సంక్రాంతి యువజనోత్సవాలు, (10) ఇతర కార్యకలాపాలు

జనగామ తాలూకాలో యువజనసంఘాల నిర్మాణం

జనగామ, సెప్టెంబరు 30

వరంగల్లుజిల్లా జనగామ తాలూకాలోని ఈ క్రింది గ్రామాల యువకులు వారి వారి గ్రామాల్లో సమావేశమై యువజన సంఘాలను ఎన్నుకున్నారు

ఈ అన్ని పోట్లకు తాలూకా యువజన సమాఖ్య తరఫున శ్రీయుతులు డి. వరహారి, కె. కేశవరెడ్డి, ఎ. వెంకట్యాగార్లు హాజరయ్యారు

పసరూపురం 50 మంది యువకులు సమావేశమై శ్రీ గాజులపాటి రాములు అధ్యక్షులుగా శ్రీ విశ్వనాథం కార్యదర్శిగా, 11 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు,

ఇబ్రహీంపురం 40 మంది యువకులు సమావేశమై శ్రీ లింగాల నర్సింహారెడ్డి, శ్రీ దాసోజు దర్శనస్వామి కార్యదర్శిగా తొమ్మిదిమందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

అట్లాగే కడ్లకొండ, కేలపోగులు, పద్మూరు, పుల్కచేటు, మొదలైన 15 గ్రామాల్లో సంఘాలు ప్రస్తుతం నిర్మాణం చేయబడినవి

ఢిల్లీ ఆంధ్రుల సాహిత్యగోష్ఠి

న్యూఢిల్లీ, అక్టోబరు 2

ఢిల్లీ ఆంధ్ర సంఘం ఆధ్వర్యాన సెప్టెంబరు 27 వ తేదీన సాహిత్యగోష్ఠి జరిగింది శ్రీమతి లక్ష్మీ రఘురాం అధ్యక్షత వహించారు

కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు తెలుగు సాహిత్యానికిచేసిన సేవను గురించి శ్రీయుతులు కె. శాస్త్రి, పురాణం సుబ్రహ్మణ్యశర్మ, ఏల్చూరి సుబ్రహ్మణ్యం గార్లు మాట్లాడారు

శ్రీమతి అనిలక్ష్మి మూసీనదిలో తెలుగు, తమిళభాషల విద్యాబోధనను గూర్చి వివరించారు

కార్యదర్శి శ్రీ రాఘవరావు వందన సమర్పణ చేశారు

దరిశి తాలూకాలో కాటక సూచనలు

చందలూరు, సెప్టెంబరు 25

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ జొటుకు వెంకటేశ్వర్లుగారు యీ క్రింది ప్రకటన చేసున్నారు

నెల్లూరుజిల్లా దర్శి తాలూకాలో జూలైనెలలో విత్తనాల కాలంలో వర్షాలుపడ్డాయి కాని అది మొదలు యిప్పటివరకు బొత్తిగా వర్షాలులేవు ఇటీవల చిన్నచిన్న తుంపరలు పడినవి కాని కాటిపల్ల పంటలకు కలిగిన మేలు ఏమీలేదు. అన్ని పైరులు రూపాయకు రెండణాల మేర అయినా పండే అవకాశం కనబడుచుటలేదు

ఈ ప్రాంతములో మంచి వర్షాలుండి బాగా పంటలు పండినా యనుకునే రోజుల్లోనే సంవత్సరాంతంలో ఎప్పుడో ఒకప్పుడుగింజలకొరత ఏర్పడుతుంది అటువంటప్పుడు ప్రస్తుత పరిస్థితి దుర్భరమని చెప్పనవసరంలేదు

ఒకవేళ మురుమురు మంచిచల్లాలు పడినా గట్టి, కొర్ర, జొన్న, ఆముదాలు, కంది వేసుకునగ మెంకలైన పంటలు పండే సూచనలు లేవు

కావున ప్రభుత్వంవారు యీ క్రింది చర్యలు గైకొనవలెను

1 భూమిశిస్తును యీ సంవత్సరానికి పూర్తిగా తొలగించుట

2 ప్రభుత్వ వ్యవసాయ పశువులను పంపిణీ

3 తాలూకాలోని ముఖ్యమైన కేంద్రాలలో చౌకడిపోల నేర్పాటు

ఒప్పందం మన్నించని ఐ ఎల్ టి డి. కంపెనీ

విజయవాడ, అక్టోబరు 2

ఏలూరు వాడరం వస్తువుల ధరల సూచికనుబట్టి 'బి' తరగతి కార్మికులకు కరవుభత్యం క్లెయిమ్‌లు ఆంధ్రస్టేట్ ఐ ఎల్ టి డి కంపెనీ వర్కర్స్ యూనియన్, మేనేజిమెంటూ 1957 ఫిబ్రవరిలో ఒక ఒప్పందం చేసుకొన్నారు కాని 1959 జూలై, ఆగస్టు నెలలకు దీనిని అమలుపరచలేదు

ఈవిషయమైయూనియన్ అధ్యక్షులు శ్రీ కె. జుల్ నరసింహం(యం పి) గారు ఏరియామేనేజర్ (ఐ ఎల్ టి డి కంపెనీ లిమిటెడ్, గుంటూరు)కు ఒక లేఖ వ్రాశారు

ఫారెస్టు కూలీలకు రేటు హెచ్చింపు

నిర్మూరు, అక్టోబరు 2

నిర్మూరు తాలూకాలోని ఫారెస్టు కాంట్రాక్టరు పదిసంవత్సరాల నుండి కాంట్రాక్టర్లు కైబోగ్గు, ఆకు ఎత్తడానికి బాగకు రేట్లు కూలి ఇస్తున్నారు ఈకూలి చాలదని, ఎక్కువ కూలి ఇవ్వవలసిందని పందుకుండికి పైగా కూలీలు కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు వెళ్ళి పార్టీ నాయకులతో చెప్పుకున్నారు కమ్యూనిస్టు నాయకులు కంట్రాక్టర్లను కలుసుకొని, కూలీల కష్టపరిస్థితులను వారికి వివరించారు

కూలి పెంచడానికి కంట్రాక్టర్లు ఒప్పుకోలేదు కూలీలు పెండుగంటలు సమ్మెచేశారు ఆకస్మాత్తు ఒకఒప్పందం జరిగింది కర్రబొగ్గు వాగకు పది రూపాయలు, ఆకువాగకు అయిదు రూపాయలు ఇవ్వడానికి ఫారెస్టు కంట్రాక్టర్లు అంగీకరించారు (ని వి)

కారు ప్రమాదంలో బాలుని మరణం

మంగళగిరి, సెప్టెంబరు 30

మంగళగిరి బస్‌స్టాండింగ్ దాపులో స్థానిక బట్టల వర్తకులు శ్రీ పేరేళ్ళ సర్వేశ్వరరావుగారి కుమారుడు నరసింహమూర్తి అనే 9 సంవత్సరముల పిల్లవాడు మద్రాసునుండి వస్తున్న యం యస్ వై 9945 నెంబరు కారుక్రింద పడ్డాడు ఆసుపత్రికి చేర్చిన వెంటనే మరణించాడు (ని వి)

పమ్మెవరం

ఒంగోలు తాలూకా కడ్లకుంట - పమ్మెవరం పంచాయితీ బోర్డుకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో ఎన్నికైన సదర్భంలో పెద్దఊరేగింపు జరిగింది.

లేఖలు

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు

ఆర్యా,

ఖమ్మంజిల్లాలో సహకార సంస్థలపై కమ్యూనిస్టుల పెత్తనము అనే పేరుతో యీనెల 16వ తేదీన ఆంధ్రపత్రికలో ఒక అసత్యవార్త ప్రచురింపబడినది సహకార సంస్థల నిర్వహణలో కమ్యూనిస్టులు పాల్గొనకపోతే సవరించలేనంతగా చక్కబడి, పురాణం సుబ్రహ్మణ్యశర్మ, ఏల్చూరి సుబ్రహ్మణ్యం గార్లు మాట్లాడారు

శ్రీమతి అనిలక్ష్మి మూసీనదిలో తెలుగు, తమిళభాషల విద్యాబోధనను గూర్చి వివరించారు

కార్యదర్శి శ్రీ రాఘవరావు వందన సమర్పణ చేశారు

దరిశి తాలూకాలో కాటక సూచనలు

చందలూరు, సెప్టెంబరు 25

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ జొటుకు వెంకటేశ్వర్లుగారు యీ క్రింది ప్రకటన చేసున్నారు

నెల్లూరుజిల్లా దర్శి తాలూకాలో జూలైనెలలో విత్తనాల కాలంలో వర్షాలుపడ్డాయి కాని అది మొదలు యిప్పటివరకు బొత్తిగా వర్షాలులేవు ఇటీవల చిన్నచిన్న తుంపరలు పడినవి కాని కాటిపల్ల పంటలకు కలిగిన మేలు ఏమీలేదు. అన్ని పైరులు రూపాయకు రెండణాల మేర అయినా పండే అవకాశం కనబడుచుటలేదు

ఈ ప్రాంతములో మంచి వర్షాలుండి బాగా పంటలు పండినా యనుకునే రోజుల్లోనే సంవత్సరాంతంలో ఎప్పుడో ఒకప్పుడుగింజలకొరత ఏర్పడుతుంది అటువంటప్పుడు ప్రస్తుత పరిస్థితి దుర్భరమని చెప్పనవసరంలేదు

ఒకవేళ మురుమురు మంచిచల్లాలు పడినా గట్టి, కొర్ర, జొన్న, ఆముదాలు, కంది వేసుకునగ మెంకలైన పంటలు పండే సూచనలు లేవు

కావున ప్రభుత్వంవారు యీ క్రింది చర్యలు గైకొనవలెను

1 భూమిశిస్తును యీ సంవత్సరానికి పూర్తిగా తొలగించుట

2 ప్రభుత్వ వ్యవసాయ పశువులను పంపిణీ

3 తాలూకాలోని ముఖ్యమైన కేంద్రాలలో చౌకడిపోల నేర్పాటు

ఒప్పందం మన్నించని ఐ ఎల్ టి డి. కంపెనీ

విజయవాడ, అక్టోబరు 2

ఏలూరు వాడరం వస్తువుల ధరల సూచికనుబట్టి 'బి' తరగతి కార్మికులకు కరవుభత్యం క్లెయిమ్‌లు ఆంధ్రస్టేట్ ఐ ఎల్ టి డి కంపెనీ వర్కర్స్ యూనియన్, మేనేజిమెంటూ 1957 ఫిబ్రవరిలో ఒక ఒప్పందం చేసుకొన్నారు కాని 1959 జూలై, ఆగస్టు నెలలకు దీనిని అమలుపరచలేదు

ఈవిషయమైయూనియన్ అధ్యక్షులు శ్రీ కె. జుల్ నరసింహం(యం పి) గారు ఏరియామేనేజర్ (ఐ ఎల్ టి డి కంపెనీ లిమిటెడ్, గుంటూరు)కు ఒక లేఖ వ్రాశారు

పాలెము కూలీలకు

పాలెము కూలీలకు పనిచేసే రోజులకు కూలి చెల్లించుట, అప్పులిచ్చుట జరగుచున్నది ఇంతవరకు కోరిన యే ఒక సంఘమునకు గాని, వ్యక్తికి కాని సభ్యత్వము ఇవ్వకుండుట, అప్పులివ్వకుండుట జరగలేదు ఈ విషయమై వారి ప్రకటనలో స్పష్టముగా పేర్కొనలేకపోవుట గమనార్హం

గ్రామీణ పరపతి సంఘముల సర్వసభ్య సమావేశములు కమ్యూనిస్టేతరులకు తెలియకుండా రహస్యముగా జరగుచున్నవనుట కట్టి బూటుపు ప్రచారము మాత్రమే శ్రీ సామినేని ఉపేంద్రయ్యగారి నాయకత్వమున తన స్వగ్రామమైన మేడేపల్లి గ్రామ పరపతిసంఘ సర్వసభ్య సమావేశము ది 14 9 59 న జరుగుతుందని సభ్యులకు తెలిసి ది 13 9 59 నాడు జరిగినట్లు మినిట్సు పుస్తకములో వ్రాసుకొని, తమ అనుయాయులతో సరిగమలు తీసుకున్నట్లు మాకు తెలిసినది ఇది ఒక్క ఉదాహరణము మాత్రమే

కమ్యూనిస్టులు మాత్రం కమ్యూనిస్టేతరులకు తెలియకుండా యెచ్చటనూ సభలు జరిపియుండలేదు శుద్ధాంధ్రకాంగ్రెస్ వాదులుగా చలామణి అవుతూయున్న కొందరు కడుపు సంఘములు కాలపరిమితి తీరిన అప్పులు కట్టియుండుట, బ్యాంకునుండి తీసుకున్న అప్పులు సభ్యులకు ఇవ్వకుండుట, కనూరైన అప్పులు బ్యాంకులో దాఖలు చేయకుండుట సర్వసామాన్యమైనవిషయం

ఇందుకు ఉదాహరణగా నేలకొండపల్లి, బనిగెండ్లపాడు, తల్లాడ పరపతి సంఘములను పేర్కొనవచ్చును ఇలాంటిమోసపు పనులకు, అరాచకపు చర్యలకు అలవాటుపడిన కొందరు కాంగ్రెస్ వ్యక్తులు తమ తత్వములను 'కప్పిపుచ్చుకొనుటకై అబద్ధపు ప్రచారము సాగించుచున్నారనుట అతిశయోక్తి కాజాలదు వీరి నిజాయితీకి సంబంధించిన యీ క్రింది ఉదాహరణ మీ ముందుంచిన సరిపోతుందని భావించుచున్నాను

ఆ ప్రకటన కిగ్రులో ఒకరైన శ్రీ సామినేని ఉపేంద్రయ్య, శ్రీ పాట్ల వీరయ్యగార్లు కేంద్ర సహకార బ్యాంకు మహాసభ సందర్భములో బ్యాంకు కార్యాలయమునుండి ప్రతినిధ్య పత్రములను దొంగిలించుకపోయి పేరు మార్చి తిరిగి తీసుకురాకడం, బ్యాంకు ఉద్యోగులు ప్రకటించి పట్టుకొన్న విషయం అందరికీ తెలుసు

అట్టి వ్యక్తులు చేసిన ప్రకటనను ఖమ్మంజిల్లా ప్రజానీకం ఎంతమాత్రం సమ్మదని నేను విశ్వసిస్తున్నాను

రాజకీయ స్వార్థపరులు సాగిస్తున్న బూటుపు ప్రచారము సమ్మతమదని ఖమ్మం జిల్లా ప్రజానీకమునకు విజ్ఞప్తి చేస్తున్నాను

ఇట్లు,

ఎ. పుష్పహోత్తమరావు,

బి. ఏ. ఎల్ ఎల్. బి., అడ్వకేటు,

అధ్యక్షులు,

ఖమ్మంజిల్లా కేంద్ర సహకారబ్యాంకు

సంబరసమాచారాలు

గుంటూరుజిల్లాలో తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘాల కార్యవర్గ సమావేశాలు ఈ క్రిందివిధంగా జరుగుతాయి

అక్టోబరు 8 తెనాలి 6 కాపట్ల ప్రదేశ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ చెన్నపాటి లక్ష్మయ్యగారు పై సమావేశాలకు హాజరు అవుతారు

బ్యాంకులో సభ్యులుగా చేర్చుకొనుట, అప్పులిచ్చుట జరగుచున్నది ఇంతవరకు కోరిన యే ఒక సంఘమునకు గాని, వ్యక్తికి కాని సభ్యత్వము ఇవ్వకుండుట, అప్పులివ్వకుండుట జరగలేదు ఈ విషయమై వారి ప్రకటనలో స్పష్టముగా పేర్కొనలేకపోవుట గమనార్హం

గ్రామీణ పరపతి సంఘముల సర్వసభ్య సమావేశములు కమ్యూనిస్టేతరులకు తెలియకుండా రహస్యముగా జరగుచున్నవనుట కట్టి బూటుపు ప్రచారము మాత్రమ

అమెరికాసహాయంచే మరో ఉక్కు ఫ్యాక్టరీ?

అమెరికా - భారత అధికారుల మధ్య చర్చలు ప్రారంభమయినట్లు వార్త

న్యూఢిల్లీ, అక్టోబరు 8

సోవియట్ ప్రభుత్వం భారతదేశంలో పెద్ద ఉక్కు ఫ్యాక్టరీని స్థాపించడానికి అవసరమైన ఇతర భారీ పరిశ్రమల స్థాపనకు సహాయం చేయడంవల్ల భారతదేశంలో సోవియట్ ప్రతిష్ఠ ఇనుమడించినదనీ, అందువల్ల కూడా ఒక పెద్ద ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించిపెడితేగాని తమ గౌరవం నిలుస్తుందనీ, అమెరికా ప్రభుత్వ వర్గాలలోనూ, పెట్టుబడిదారీ వర్గాలలోనూ ఆందోళన బయలు దేరింది

ఈ దృష్టితో, ఇటీవల ఇక్కడి అమెరికా రాయబారి బంకర్ తన దేశం వెళ్లినప్పుడు భారతదేశంలో కాల్దుర్గ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించేందుకు సహాయపడవలసిందిగా అక్కడి ఉక్కు రంగానికి, అమెరికా ప్రభుత్వాన్ని కోరినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తోంది

భారతదేశంలో 4వ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించే విషయంలో తాము తగిన సహాయం అందజేయడానికి సిద్ధంగా వున్నట్లు అమెరికా ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియజేసినట్లుకూడ తెలుస్తోంది

అయితే ఈ ఫ్యాక్టరీ స్థాపన ప్రభుత్వరంగంలో జరగాలా? లేక ప్రైవేటు రంగంలో జరగాలా అనే సమస్య ఇంకా తేలలేదు ఈ విషయమై ఇంకా చర్చలు జరగవలసి వుంటుంది

ఈ ఫ్యాక్టరీ స్థాపనకు పదహారోట్లు కాల్దుర్గ విదేశీ ద్రవ్యం అవసరమవుతుందని అంచనా ఈ ఫ్యాక్టరీ స్థాపనలో కూడా పాల్గొనడానికి సుముఖంగా వున్నట్లు అమెరికాలోని ప్రైవేటు ఉక్కు రంగానికి తెలియజేశామని తెలుస్తోంది

ఈ సమస్యపై భారత - అమెరికా ప్రభుత్వ అధికారులకధ్య చర్చలు ప్రారంభమయినట్లు కూడ అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవస్తున్నది

అయితే ఈ సహాయానికి వరతు లేమిటనే విషయమై అమెరికా ఉక్కు రంగానికి ఆదుర్దాగా వున్నాయి కాబట్టే, బ్రిటిష్ రంగానికి మధ్య దేశంలో స్థాపించిన ఉక్కు ఫ్యాక్టరీల విషయంలో భారత ప్రభుత్వం పెట్టిన వరతులే అయితే, అమెరికా రంగానికి అభ్యంతరం లేదు

దీనికి అవసరమయిన ఆర్థిక సహాయం ఎగుమతి దిగుమతి వ్యాపారం లేక అభివృద్ధి బుణాల నిధి నుంచి సమకూర్చవచ్చునని అమెరికా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది

అమెరికా ప్రతిపాదన నిలబెట్టగల ఒక్క ఫ్యాక్టరీగాని, మరో ప్రాజెక్టుగాని భారతదేశంలో లేకపోవడం అమెరికా ప్రభుత్వవర్గాలకు వ్యాపార వాణిజ్య వర్గాలకు చాలా అందోళనకలిగిస్తున్నందువల్ల, వారు ఈ విషయంలో మరింత శ్రద్ధతీసుకుంటున్నట్లు తెలుస్తోంది

రైలుబండి పట్టాలు తప్పి ఒకరి మరణం

కలకత్తా, అక్టోబరు 8

హోరు తుఫానులో బంబూరా - దామోదర నదీ మార్గంలో ప్రయాణం చేస్తున్న ఒక పాసెంజరు రైలు ఈనెల 1వ తేదీన తమ్రలుక్-ఇందాస్ల మధ్య పట్టాలుతప్పింది ఫలితంగా ఒక ప్రయాణీకుడు మరణించాడు మరో 8 మందికి గాయాలు తగిలాయి

ఢిల్లీనుండి కులూకు విమాన మార్గం

న్యూఢిల్లీ, అక్టోబరు 8

ఈశాన్య పంజాబులోని హిమాలయ ప్రాంతంలో ప్రఖ్యాత విశ్రాంతి కేంద్రమైన కులూ లోయకు నేటినుండి విమాన మార్గం ఏర్పడింది ఇందుకు ప్రారంభంగా భారత విమాన కార్పొరేషన్ వారి డకోటా విమానం నేటి ఉదయం ఢిల్లీ నుండి కులూకు మొట్టమొదటి ప్రయాణం చేసింది

మల్లిఖార్జునశర్మస్మారక దినోత్సవం 9వ తేదీన

యూసుఫ్, అక్టోబరు 8

కె. శాలి శాలూ యూసుఫ్ గ్రామంలో కామ్రేడ్ మల్లిఖార్జున శర్మ స్మారక దినోత్సవం ఈనెల 9వ తేదీన జరుగుతుంది రాత్రి 8 గంటకు జరిగే బహిరంగ సభలో విశాలాంధ్రసంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు పుపన్యసిస్తారు

ఖమ్మం ధర్మాస్పత్రి

ఖమ్మం, అక్టోబరు 8

ఖమ్మం తాలూకా జానకిపాయి గూడెం గ్రామాన్ని చెందిన ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జ్వరంతో బాధపడుతున్న 17 సంవత్సరాల తన కూతురును గత నెల 27 తేదీ నాడు తీసుకొచ్చి ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చాడు రెండవ రోజున జ్వరం అధికమైంది కాని ఏ లాంటి చికిత్స జరిపుండలేదు మూడవ రోజున అది "టైఫాయిడ్"గా మారింది కాని డాక్టరు మందు యివ్వలేదు తినమందులు లేద్దామంటే ఉపాధ్యాయునికి ఆర్థికస్తోమత లేదు ఒబ్బు చేతినుంచి దాటిపోయింది 30 తేదీ నాడు ఆమె మరణించింది

ఆస్పత్రిలో పేరకానికి పేదవారికి ఆస్కారం లేదు ఒకవేళ ఆస్పత్రిలో చేర్చబడ్డా సరైన మందు యివ్వకపోవడం వాలాటుంది కల్పిపోయి, ప్రయివేటు డాక్టర్ల వద్ద మందు తీసుకొంటున్నారు

హిందూమహాసముద్రంలో పరిశోధనలు

హేగ్, అక్టోబరు 8

అంతర్జాతీయ శాస్త్రవిజ్ఞానసమితి కార్యవర్గం 1962 63 లో హిందూమహాసముద్రంలో పరిశోధనలు చేయాలని నిర్ణయించింది

ఈ సముద్రంలో అనేక ప్రాంతాల సంగతి చేటివరకూ ఎవరికీ తెలియదనీ, కొన్నిచోట్ల సముద్రగర్భంలో అయస్కాంత క్షేత్రాల కొలతలు తీసుకోవడం కావలసినట్లు, శాస్త్రజ్ఞులకు చాలా ఉపయోగకరమని సమితి అధ్యక్షుడు మర్ రాబర్ట్ ఫీటన్సు తెలియజేశారు ఈ పరిశోధనలకై ప్రత్యేకంగా ఒక నౌకను నిర్మించనున్నారు

ఈ సముద్రంలో కొన్నిచోట్ల జీవులు చచ్చిపోతుంటాయి ఈ విషయమైకూడా పరిశోధన సాగిస్తారు

గవర్నరువద్దకు ఇబ్రహీంపట్నం రైతుల రాయబారం

వేదఖళ్ళను లక్షణమే అవుచేయించాలని 15 వందల మంది విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 4

లాభసాటి భూములను సాగు చేసుకొంటున్న రైతుల వేదఖళ్ళను తక్షణం ఆపుచేసి వారికి విధించిన వేలాంటీలను రద్దు చేయాలని, హైదరాబాదు జిల్లా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ కె. కృష్ణమూర్తి, శ్రీ సి. బాలమంతరెడ్డి, శ్రీ కోటయ్య గార్ల నాయకత్వాన 15 వందలమంది వేద రైతులు ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచ్చారుకు ఒక మెమొరాండం సమర్పించారు

మెమొరాండంలో ఇంకా ఇలా వుంది

"ఈ రైతులు ఈ భూములను దురస్తుచేసి సాగుచేసుకొంటున్నారని వారికి ఈ భూములు పట్టాకట్టివ్వడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి పట్టాలిచ్చిన భూములు నివసించుటలో కూడ, ఈ పట్టా భూములు ఇంకా రైతులకు అందజేయబడలేదు

పడావుగావున్న భూములు

మాజీ జాగీర్దార్ల భూములు అనేకం పడావుగా వున్నాయి వీటిని, సైజాంస్వాధీనంలోవున్న బీడుభూములను అటవీశాఖవారు స్వాధీనంచేసుకొన్నారు కాని వీటిలో చెట్టు పుట్టా ఏమీలేదు వీటిని భూమిలేని రైతులకు పంచుకోవాలని కోరుతున్నాము

హైదరాబాదునిజాంభూదానంగా ఇచ్చిన భూమి చాలా విలువయిన అడవి ప్రాంతం ఈ భూమిని అటవీశాఖకు ఇచ్చి, దానికి మూడుగా, రెజర్వుపార్టులో సాగుకూడాకుండగా వున్న భూములను తీసుకోవాలని భూదాన సమితివారు ప్రయత్నించారు కాని రాష్ట్రీకృతసాయకమంత్రి ఈ మార్పిడికి అంగీకరించడంలేదు కనీసం సుంగల్, ఛత్నూర్, వేలేరు మండలాల్లో, మహేశ్వరంకండ్ల బంజరు భూములను భూదాన సమితికిచ్చి వారికి దానంగా వచ్చిన అడవి ప్రాంతాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయాలని కోరుతున్నాము

ఇబ్రహీం పట్టణం తాలూకాలో కరీఫ్ పంట పూర్తిగా పోయింది కాబట్టి ఈ సంవత్సరం శిస్తువసూలు ఇచ్చి తాలూకాలో చౌక ధాన్యం డిపోలు పెట్టాలి తక్కావీ రుణాలు కావాలి అని అన్నారు

వరిపిగా సుంకాలు చేయాలి

తాలూకా ముఖ్యపట్టణంలో తన్న తాలూకాలో మరెక్కడా దొరకటం లేదు కాబట్టి కొంతమంది ఆయుర్వేద వైద్యులనైనా ఈ తాలూకాలో నియమించవలసిందిగా కోరుతున్నాను

పెట్రోలు కమిటీవారు నడుపుతున్న ఇబ్రహీంపట్నం హైస్కూలు ను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని నిర్వహించాలి

గుణగల్‌లో ఒక మాధ్యమిక పాఠశాలను స్థాపించాలి నెమ్నూరులోని హైస్కూలును అభివృద్ధిపరచాలి అని మెమొరాండంలో వుంది

ప్రజలు చెప్పిన విషయాలను గవర్నరు శ్రద్ధగా విన్న తమకాత తనకు చేతనయినంతలో సహాయం చేస్తానని కాస్తానం చేశారు

దేశంలో ఆహార కొరత

రాష్ట్రపతి ప్రసంగం

దుర్గాపూర్ (బీహార్), అక్టోబరు 8

ఆహారసమస్య భారతదేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల్లో మొట్టమొదటిదని రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ అన్నారు ప్రతి రైతూ తన శక్తికొలదీ ఉత్పత్తిని పెంచి ఆహారం విషయంలో భారతదేశాన్ని స్వయం సమృద్ధం చేయాల్సిన అవసరం వుందన్నారు

రాష్ట్రపతి యింకా యిలా అన్నారు "దేశంలో ఆహారకొరత వుంది ప్రస్తుత ఉత్పత్తి ప్రజల అవసరాల్ని తీర్చలేకపోవడం కల్లనే ఈ ఆహారకొరత ఏర్పడింది అందువల్ల రైతులంతా మంచి విత్తనాలను, ఎరువులను వినియోగించి, అందుబాటులోవున్న ఇరిగేషన్ సౌకర్యాలను ఉపయోగించి ఉత్పత్తిని రెండింతలు చేయాలి ఆహార ధాన్యాలను దొంగచాటుగా దాచడం మంచిది కాదు అని అన్నారు

మున్సిపల్ ఎన్నికలు

మచిలీపట్నం, అక్టోబరు 2

మచిలీపట్నం మునిసిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో యీ క్రిందివారు ఎన్నికైనారు

శ్రీయుతులు (1) కాకర్లమూడి సత్యనారాయణ, (2) పిన్నకోట వెంకటస్వామి (3) మీర్ ఆలీఅబ్బర్ (4) వడ్డిరంగారావు (జ) (5) శ్రీమతి కోగాడు సరస్వతమ్మ (6) (6) సన్నాల గోపాలరావు (7) గడ్డం రాఘవయ్య (8) తుళ్లపాటి వెంకటేశ్వరరావు (9) జొన్నలగడ్డ నరసింహారావు (10) గోళ్ళ ఆదినారాయణ (జ) (11) కె. నాగేశ్వరరావు (5) (12) మందం శెట్టి కృష్ణారావు (13) నాయుడు నాగేశ్వరరావు (14) అనుమకొండ సూర్యనారాయణ, (15) అనుమకొండ కాంతారావయ్య (16) పిన్నకోట ధర్మారావునాయుడు (17) మేళా నాగేశ్వరరావు (18) చలసాలశెట్టి పాండురంగారావు (19) కొదనింగు లక్ష్మణరావు (20) భట్రాజు నాగేశ్వరరావు (21) అరక రమణారావు, (22) అకుమూరి రామారావు (23) కూరాల్ల రామేశ్వరరావు (24) గజ్జల వెంకట నీరరాఘవస్వామి, (25) పిన్నమ్మ గడ్డ సుందరమూర్తి (26) ఆవుల కోటేశ్వరరావు (27) పువ్వుల సత్యనారాయణ (జ), (28) శ్రీమతి కె. నేటి విజయలక్ష్మి (5) (29) కూర్మా కోటేశ్వరరావు (30) డాక్టర్ సుబ్బా వెంకటరామశాస్త్రి (జ) (31) పడుగు లక్ష్మయ్య (5) (32) పెనసింగు కృష్ణారావు

గుంతకల్లు

గుంతకల్, అక్టోబరు 2

అనంతపురంజిల్లా గుంతకల్ మునిసిపల్ కౌన్సిలుకు ఈ క్రిందివారు ఎన్నికయ్యారు

శ్రీయుతులు చెన్నపీరయ్య శ్రీమతి మేరీ కోజా లిండ్ (స్త్రీ-5), చిన్న పంపన్న, బస్తాన్ సాహెబ్, (పోటీలేదు) శ్రీమతి సాలాబీ (స్త్రీ 5 పోటీలేదు), పి ఎల్లాబీ రావు, తిమ్మన్న (5), భీమన్న (పోటీలేదు), యస్ జోయ్యాసాహెబ్, బాబూద్ సాహెబ్, ఆర్ లక్ష్మీకాంతం, రామచంద్రగౌడ్, యం గోవిందులు (రమ్యానిష్టు), యం శివారెడ్డి (పోటీలేదు), పి రమణరావు, ఎ ఆర్ మహబూబ్‌పత్తు, నాగమాణెమ్మ, షేక్ బాషాసాహెబ్, శ్రీమతి గాలమ్మ (స్త్రీ 5), తిమ్మారెడ్డి, జాలజాగిరెడ్డి పాటిల్ మంతకలి రెడ్డి, యస్ పి లక్ష్మన్న, హనుమంతప్ప (5) గార్లు

కాకినాడ

కాకినాడ, అక్టోబర్ 2

తూర్పుగోదావరిజిల్లా కాకినాడ మునిసిపల్ కౌన్సిలుకు ఈ దిగువవారు ఎన్నికైనట్లు ప్రకటించబడింది

శ్రీయుతులు సుందర అప్పారావు, యస్ భాస్కరరావు, శ్రీమతి విపాయమ్మ (స్త్రీ - 5 - పోటీలేదు), భమిడిపాటి సత్యనారాయణ, తల్లాది స్వామి, కె అప్పారావు, సి విశ్వేశ్వరావు, కె వరసింహారెడ్డి, పెద్ద అప్పారావు, నీలపు తాతబ్బాయి, కోటి వల్లి సత్యనారాయణ రావు, యస్ వీరభద్రరావు, ఆర్ సూర్యనారాయణ (పోటీలేదు), తాడి జగన్నాథరావు, పంగాయల శ్రీరామమూర్తి, శ్రీమతి తింగా పార్వతీదేవి (స్త్రీ 5), కె జగన్నాథరావు, శ్రీమతి కొమ్మారెడ్డి అమ్మణి (స్త్రీ-5) వెంకట శ్రీరాములు, జి సత్యనారాయణమూర్తి, ఎం కె విశ్వనాథం, శ్రీమతి ఎం వి రమణమ్మ (స్త్రీ-5), కె అప్పారావు, పి విరామమూర్తి, కోలా వెంకటస్వామి, ఎ వెంకటరావు, వి వీరభద్రరావు, శ్రీమతి యం. పోలమ్మ (స్త్రీ 5), టి రామం, పాన్నాడ రామచంద్రరావు, డి చలపతిరావు, ఎ సత్తిరాజు, శ్రీమతి ఎం సత్తెమ్మ, (స్త్రీ 5), డి కోదండరావుగార్లు,

భీమునిపట్నం

భీమునిపట్నం, అక్టోబరు 4

విశాఖజిల్లా భీమునిపట్నం మునిసిపాలిటీకి ఈక్రిందివారు సభ్యులుగా ఎన్నికైనారు

శ్రీయుతులు ఏకుల జగ్గారావు, పెంకర నారాయణరావు, పుసిరిగల అప్పలరాజు రాయపురెడ్డి అప్పారావు, శ్రీమతి యస్ లక్ష్మీనరసమ్మ (స్త్రీ 5), కామారి కామ్యయేశు, పూర్ల వెంకటరావు, దాసు సత్యనారాయణ, చిలకా వెంకటేశ్వరరావు, యస్ వి వి శ్రీనివాసమూర్తి

మరియు 2 8 12 18 14 వార్డులు నుండి సభ్యులు పోటీలేకుండా ఎన్నికైనారు

ఆరోగ్య వినోదాభావే శాంతి సైనికులు అగ్రా కారేగిరిలో పర్యటించి, దోడీగాంధ్రను కాంతియాత్ర పద్ధతులద్వారా లాంఠనీకి సంకల్పించారు

ప్రజాస్వామ్యంలో పత్రికల బాధ్యతలు అపారం

లాభాపేక్షయే లక్ష్యంకారాదని

బొంబాయి సభలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

బొంబాయి, అక్టోబరు 8

మనదేశంలో పత్రికారంగం కూడా ఒకపెద్ద పరిశ్రమగా తయారైంది ఇతర పెద్దపరిశ్రమలలోవలెనే పత్రికా పరిశ్రమలలోకూడా సమాజానికాలాభాలు సాధనకే హెచ్చు ప్రాధాన్యతను యివ్వడం నేడు జరుగుతున్నది, అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు

సౌరాష్ట్రి ట్రస్టుకారిచే నిర్వహించబడుతున్న "స్వధూమి" గ్రూపు పత్రికల రజతోత్సవాలకు ఆయన నేడు అధ్యక్షత వహించారు

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో నేడు మనదేశంలోని పత్రికల తీరును గురించి యిలా అన్నారు

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వుండాలి అందువలన పత్రికలను బ్లాక్ రంగంలోకి తీసుకొని నిర్వహించడమనే సమస్యలేదు పత్రికల ప్రయోజనం వ్యక్తులు, లేక సంస్థల యాజమాన్యమున వుండకపోవడమే అయితే యివ్వడం జరగుతున్న తేమిటి? పత్రికా రంగంకూడా ఒక పెద్ద పరిశ్రమగా తయారైంది అందువలన ఇతర పెద్ద పరిశ్రమల్లో జరిగే సమాజానికి పత్రికా పరిశ్రమలక్ష్యం కూడా లాభాలనుగడించడమే ప్రధానమైంది

నేడు పెద్ద పెద్ద పత్రికల్లో కోట్లాది రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు గ్రూపు పత్రికలను స్థాపించుతున్నారు వీటి లక్ష్యం కేవలం పెద్దపెద్ద లాభాలను గడించడం మాత్రమే వ్యాపార ప్రకటనల ద్వారా పత్రికలకు హెచ్చు ఆదాయం వస్తుంది అందువలన సహజంగా సంపాదన లక్ష్యాలకు వ్యాపారానికి అనుగుణ్యమవుతున్నాయి

గతంలో సంపాదకునిపట్టి ఆ పత్రిక యొక్క ప్రతిష్ఠ వుండేది ఆ సంపాదకుని భావాలకు విలువవుండేది కాని ఇప్పుడు పెద్దపెద్ద పత్రికల్లో సంపాదకుడు ఒక లెక్కలో మనిషి కాడు సంపాదకుని రచనలను పాఠకులెవరూ 'గురువచనం"గా తీసుకోవడంలేదు

ఇప్పుడు పత్రికలు పారిపాటు ధోరణిలో నడుస్తున్నాయి కాబట్టి వాటిని గురించి విపులంగా నేను ప్రస్తావించదలచను మనదేశ స్వాతంత్ర్యానికి ముందు అంటికీ ఉమ్మడి లక్ష్యం అంటూ ఒకటి వుండేది విశేష అధికారాన్నుండి మార్చుకుని స్వాతంత్ర్యం సాధించడమే ఆ ఉమ్మడిలక్ష్యం

కాని యిప్పుడు మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది ప్రజాస్వామ్య సూత్రాలద్వారా ప్రజల్లోండ మైన ఆర్థిక, సాంఘిక పురోగతికి ప్రయత్నించుతున్నాం ఈ పరిస్థితుల్లో అన్ని పార్టీలు, యితర ముఖ్యులూ తమతమ దృష్టికోణాలను గురించి ప్రజలకు వివరించేందుకు అవకాశాలు పుంజాలి పత్రికలకు సంపూర్ణమైన స్వేచ్ఛ వున్నప్పుడే యిది సాధ్యపడుతుంది

నేడానికి ప్రభుత్వానికిగల విధివిధానాలను గురించి ప్రజలను విస్తారంగా వివరించడానికి మరదృష్టగలత్తా నేడు న్న పత్రికల ధోరణి అనుకూలంగా లేదు లాభాలకే ప్రధాన లక్ష్యంగా వుంచుకొని పెద్దపరిశ్రమగా పత్రికలను నిర్వహించితే సంపాదన లక్ష్యాలు దెబ్బతింటాయనేది నా నిశ్చితాభిప్రాయం

పత్రికలు నేడు ధనికవర్గాల ప్రయోజనాలకు అనుగుణ్యంగా వ్యవహరిస్తున్నాయని నాకు చలిడి ఫారిన్ అన్న వ్యాఖ్యానం "జన్మభూమి" గ్రూపు పత్రికలకు వర్తించదని శ్రీ నెహ్రూ అన్నారు "జన్మభూమి' పత్రికలు ఒక ట్రస్టు క్రింద నిర్వహించబడు తున్నాయనీ, ప్రజలకు సంబంధించిన విషయాలను గురించి అవి ఆందోళన చేసేటప్పుడు, స్వాతంత్ర్య ఉద్యమంలో అవి పాల్గొనడంగమనవుంటేదనీ తెలిపారు

వచ్చే కొద్ది సంవత్సరాల్లో భారతీయ భాషా పత్రికల సర్క్యులేషన్ క్షీణించినా పెరుగుతుందని నాకు నిశ్చయించుకున్నానని శ్రీ నెహ్రూ అన్నారు

'జన్మభూమి' పత్రికల రజతోత్సవాలకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి జాకీర్ రాధాకృష్ణన్ తదితర ప్రముఖుల సందేశాలను పంపారు ఉత్సవాలకు బొంబాయిముఖ్యమంత్రి శ్రీ వై బి. చవాన్, గవర్నర్ శ్రీ ప్రకాశ్ మొదలైనవారు హాజరయ్యారు

కాశ్మీర్ యువరాజు కరణ్‌సింగ్ శ్రీనగర్‌లో ఒక వైద్య కళాశాలకు ప్రారంభోత్సవం చేశారు కాశ్మీర్‌లో తొలిసారిగా స్థాపించబడిన వైద్యశాల యిదే

హిందీ పత్రికల తక్కువ వ్యాప్తికిగల కారణం

అని వాడుతున్న జటిలమైన భాషేనని శ్రీ నెహ్రూ వెల్లడి

బొంబాయి, అక్టోబరు 8

నేటి హిందీ దినపత్రికలు వాడుతున్న జటిలమైన హిందీని తన స్వంత నాలుగుకు అర్థంకాదనీ, జారవిడుచు తన కష్టదశపచ్చి ఆపత్రికల్లో వాడే భావ తమకేమీ అర్థంకావడంలేదని చెబుతూ పుటారని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు

'జన్మభూమి' గ్రూపు పత్రికల రజతోత్సవాల సందర్భంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషను వాడినప్పుడే పత్రికల సర్క్యులేషన్ అత్యధికంగా పెరగగలదన్నారు

దేశంలో హెచ్చుకుంటి మాట్లాడుతున్న హిందీ పత్రికల సర్క్యులేషన్ తమిళం, మరాఠీ, గుజరాతీ పత్రికల కంటే తక్కువగా వున్నది ఇందుకు హిందీ పత్రికలు వాడుతున్న జటిలమైన భాషే ప్రధాన కారణమని ఆయనన్నారు

ప్రదేశ్ రైతుసంఘం

కార్యవర్గం, సాధారణ సభ్యుల సమావేశంవాయిదా

విజయవాడ, అక్టోబరు 4

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కృష్ణారావుగారి ప్రకటన చేస్తున్నారు

ఈ నెలలో వివిధ జిల్లాలలోనూ బ్లాకు సమితులకు అధ్యక్ష ఎన్నికలు, బ్లాకు సమితి ఏరియాలో గ్రామ పంచాయితీ ఎన్నికలు వున్నందున ప్రదేశ్ స్థాయి సంఘ సమావేశాన్ని, కార్యవర్గ సమావేశాన్ని వాయిదా వేయవలసివచ్చింది కొన్ని జిల్లాసంఘాలు కోరాయి ఈ కారణంగా ఈనెల 6వ తేదీన స్వర్ణగ్రామంలో జరగవలసిన కార్యవర్గ సమావేశమును, 7, 8 తేదీలలో జరగవలసిన స్థాయి సంఘ సమావేశాన్ని వాయిదా వేయడమైనది

ఖమ్మం పట్టణ కాంగ్రెసు ఉపాధ్యక్షుని అఘాయిత్యం

ఖమ్మం, అక్టోబరు 2

ఖమ్మం పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ రావత్తి సత్యనారాయణ నిన్న రాత్రి బిక్షం, కాదుమూరు రాములు, మరొక యిద్దరు గ్రామస్థులతో ఖరబాక్ పురం వాడ్డులో ప్రభుత్వ ఉద్యోగిగా వుంటున్న పి డబ్ల్యు డి ఓవర్సీర్ శ్రీ కృష్ణారావుగారి ఇటిలో జొరబడి ఓవర్సీర్ తద్వారా వున్న ప్రభుత్వ చరకాని క్రిస్మస్‌ను విపరీతంగా కొట్టారు స్పృహ తప్పి పడిపోయిన క్రిస్మస్‌ను యిరుగుపొరుగువారు కాపాడి పోలీసు స్టేషనుకు తీసుకెళ్లి రిపోర్టుచేశారు అదేరాత్రి 11గంటలకు ఆస్పత్రిలో చేర్చారు క్రిస్మస్ పరిస్థితి ప్రమాదంగా వుంది పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు

రాడీలు యింటిలో చొరబడుతుండగా క్రిస్మస్ భయపడి యింటి లోనికి పరుగెత్తాడు అంతటితో వీరు ఆగక యింటిలో దాగుకొనివున్న క్రిస్మస్‌ను పట్టుకొని విపరీతంగా కొట్టారు ఈసందర్భంలో యింటి యజమాని, భార్యాపిల్లలు భయభ్రాంతులై కేకలువేయగా రాడీలు వెళ్ళిపోయారు

ఇంటిలో దొరబడి సామానంతా లండర లండర చేశారు ఊడులలో దాచుకొనివున్న కిలోజుల పసిరందు ప్రాణాలను సాహసంతో తల్లి కాపాడుకోగలిగింది రాడీలు ఇంటిలో చొరబడి ఊడులు తొట్టిని విపరీతంగా ఇంకలో తల్లి తచ్చి బిడ్డ ప్రాణాలను కాపాడుకున్నది

పట్టణకాంగ్రెసు ఉపాధ్యక్షుని అఘాయిత్యాలు కానాటా మితిమీరుతున్నవి రాడీలను పోగుచేసుకొని యింట్లమీద పడటం, రాత్రిపూట ఏమీఎరగనట్లు వారిని నిద్రించి బండబూతులు తిట్టడం, పైబడి కొట్టడం పరిపాటి అయింది

ఇటవల నిజమిస్తున్న బురహాన్‌పురం కార్యాలయాన్ని కూడా కొట్టారు రాత్రిపూట శ్రీలు బాగా కొంటె పెళ్ళడమే భయంగా వున్నది

హిందీ పత్రికల తక్కువ వ్యాప్తికిగల కారణం

అని వాడుతున్న జటిలమైన భాషేనని శ్రీ నెహ్రూ వెల్లడి

బొంబాయి, అక్టోబరు 8

నేటి హిందీ దినపత్రికలు వాడుతున్న జటిలమైన హిందీని తన స్వంత నాలుగుకు అర్థంకాదనీ, జారవిడుచు తన కష్టదశపచ్చి ఆపత్రికల్లో వాడే భావ తమకేమీ అర్థంకావడంలేదని చెబుతూ పుటారని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు

'జన్మభూమి' గ్రూపు పత్రికల రజతోత్సవాల సందర్భంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషను వాడినప్పుడే పత్రికల సర్క్యులేషన్ అత్యధికంగా పెరగగలదన్నారు

దేశంలో హెచ్చుకుంటి మాట్లాడుతున్న హిందీ పత్రికల సర్క్యులేషన్ తమిళం, మరాఠీ, గుజరాతీ పత్రికల కంటే తక్కువగా వున్నది ఇందుకు హిందీ పత్రికలు వాడుతున్న జటిలమైన భాషే ప్రధాన కారణమని ఆయనన్నారు

బస్సు ప్రమాదంలో కాశ్మీర్ ప్రధాని తమ్ముని మృతి

శ్రీనగర్, అక్టోబరు 8

కర్గిల్‌నుండి శ్రీనగర్‌కు వస్తున్న ఒక బస్సు పడిలో దూకినందువల్ల కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ పినతమ్ముడు శ్రీ బక్షీ వలీ మహమ్మద్ మరణించాడు

బండారునాయకే హంతకుని ప్రశంస

హత్యకుపూర్వం ప్రకటి పబడిన వ్యాసం

కొలంబో, అక్టోబరు 8

సింహళప్రధాని బండారునాయకేను హత్యచేసిన బౌద్ధభిక్షువు సోమరామ థేరోను ప్రశంసిస్తూ బండారునాయకే పార్టీవారి పత్రిక ప్రకటించిన వ్యాసాన్ని సిలోన్ డెయిలీ న్యూస్ అనే ప్రముఖ దినపత్రిక నేడు పునర్ముద్రించింది

ఈ వ్యాసంలో థేరోను గూర్చి ఇలా వ్రాయబడ్డది 'కపట దమనాలు, పాపిల్యం, నిరాడంబరం, వినయం, విద్యుత్ ఇన్ని సుగుణాలను ఒకే వ్యక్తిలో మనం చూడలేనంగా చూడం కాని నేను వీటిని ఒక వ్యక్తిలో చూచాను ఆయన ఎవరు? థేరోనా సోమరామ థేరో'

ఈ వ్యాసాన్ని ఉదహరించిన సంగతిగూడ సిలోన్ డైలీన్యూస్ ఒక సంపాదకీయం వ్రాస్తూ బౌద్ధ సంఘాన్ని పూర్తిగా శాసనం చేయవలసిన అవసరమెంతో ఉందని పేర్కొన్నది

బౌద్ధసంఘంలో అవినీతి పాడుకొని పోతుందనీ కొంతమంది బౌద్ధభిక్షువులలో అధికారదృష్టి పెరుగుతున్నదనీకూడా పై సంపాదకీయంలో వ్రాశారు

బౌద్ధభిక్షువు విడుదల

కొలంబో, అక్టోబరు 8

న్యాక్లీ పట్టణానికి సమీపంలో సంబంధమున్నదని అరెస్టు చేసిన బౌద్ధ భిక్షువు పాన్నాలేకర్ థేరోను నేడు పోలీసులు విడుదల చేశారు

భారత జపాన్ సంఘం

కలకత్తా, అక్టోబరు 2

భారత జపాన్ ప్రజలమధ్య మైత్రి పెంపొందించడానికై నేడిక్కడ భారత జపాన్ సంఘాన్ని స్థాపించారు దీనికి కలకత్తా మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ బి చక్రవర్తి ప్రారంభోత్సవం జరిపారు

ఈ సందర్భంలో జరిగిన సభలో భారత దేశంలోని జపాన్ రాయబారి మొదలగు ప్రముఖుల పాల్గొన్నారు

టిబెట్టుపై ఐరాస చర్చ వాయిదా

ఐ రా స, అక్టోబరు 2

టిబెట్టు పరిస్థితిని ఐరాస పారిశ్రమ సంఘం పరిశీలించాలని కోరుతూ చేసిన ప్రతిపాదన వచ్చే శుక్రవారం వరకూ వాయిదా వేయాలనిపిల్లా దు, మలయా దేశాల ప్రతినిధులు కోరారు

తూర్పుజర్మనీ లఘు పరిశ్రమ ప్రతినిధివర్గం

హైద్రాబాద్‌కు రాక

హైద్రాబాద్, అక్టోబరు 8

తూర్పు జర్మనీ ప్రజాస్వామ్యరిపబ్లిక్ ప్రభుత్వానికి చెందిన ఒక ఉన్నతస్థాయి పరిశ్రమల ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ ఎట్టో నేడిక్కడకు వచ్చారు ఈ సందర్భంలో ఆయన సర్ సంగర్ వద్దనున్న పారిశ్రామిక ఎస్టేటును సందర్శించారు జంట నగరాల్లోని అనేక ఫ్యాక్టరీలను, పరిశ్రమలను కూడా సందర్శించారు

ఈ ప్రతినిధివర్గంలోని యిద్దరు సభ్యులలో ఒకరైన స్కామిటో ప్రస్తుతం ఢిల్లీలో వున్నారు వీరుకూడా త్వరలో సోమవారంనాడు యిక్కడికి వస్తారు వీరికవుడ వరంగల్ సందర్శిస్తారు ఆ తర్వాత విజయవాడ వెళ్ళి అక్కడినుండి తిరిగి 10వ తేదీకి హైద్రాబాద్ వస్తారు ఈ ప్రతినిధి వర్గం ఆంధ్రప్రదేశ్‌లో అయిదు రోజులు గడుపుతారు ఈ సందర్భంలో వీరు రాష్ట్రంలో పెట్రోల్వరను పరిశ్రమలను చూచి వివిధ పారిశ్రామికవేత్తలతో సంభాషణలు జరుపుతారు (పి పి)

అంటువ్యాధుల నిర్మూలన

వైద్యులకు శ్రీ కర్మార్కర్ ఉద్బోధ

బ